# ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలి

**- అర్హత ఉన్న ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు : మంత్రి గుమ్మనూరు జయరాం**



2లో

**దేవనకొండ, జూన్ 26, ప్రభాతవార్త**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబు దారితనంతో పనిచేసి అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చెల్లెలచెలిమిల, బంటుపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా చెల్లెల చెలిమిల గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందిస్తున్న సచివాలయ సేవల గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది భాధ్యతతో విధులు నిర్వహించి ప్రజల నుండి మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల గడప వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతిఒక్క ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారితనంతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయం మంజూరైన దానిని భూమిపూజ చేసి ప్రారంభించారు. జగనన్న సురక్ష పథకం అమలులో భాగంగా ప్రతి అధికారి, వాలంటరీ ప్రతి ఇంటిని దర్శించి ఆ ఇంటిలో సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వారి యొక్క సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కారానికై కృషి చేయాలని సచివాలయ సిబ్బంది, అధికారులకు మంత్రి సూచించారు. మంత్రి జయరాం గ్రామంలో ఇంటింటిని సందర్శించి ప్రభుత్వం చేసిన సంక్షేమం

## హిందువుల మనోభావాలపై..
## రామ్‌కో సిమెంట్ వారి దాష్టీకం..!

- అకస్మాత్తుగా పొలిమేర పెద్దమ్మ గుడి కూల్చివేత
- పెట్నికోట- కనకాద్రిపల్లె గ్రామాల మధ్య ఘటన
- సున్నితమైన అంశంపై రామ్‌కో పరిశ్రమ లెక్కలేనితనం
- హిందూ ఆలయాలంటే అలుసా అంటున్న.. పార్టీలు, ప్రజా సంఘాలు
- చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు విజ్ఞప్తి
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఐ, ఎస్ఐ

రామ్‌కో పరిశ్రమకు భూములిచ్చిన రైతులంటే గౌరవం లేదు. ప్రజలంటే లెక్కే లేదు. చివరకు దేవుళ్ల ఆలయాలను సైతం ఏమాత్రం భయం, భక్తి లేకుండా నిర్ధాక్షిణ్యంగా కూలదోయడం కొలిమిగుండ్ల మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హిందూ ఆలయాలపై రామ్‌కో సిమెంట్ దాష్టికాన్ని పలువురు తీవ్రంగా ఖండిస్తున్నారు. వివరాల్లోకి వెళితే..





**కొలిమిగుండ్ల, జూన్ 26, ప్రభాతవార్త**
మండలంలోని పెట్నికోట, కనకాద్రిపల్లె గ్రామాల మధ్య ఎంతో కాలంగా గ్రామస్థులచే పూజలు అందుకుంటున్న పురాతన పొలిమేర పెద్దమ్మ తల్లి ఆలయాన్ని రామ్‌కో సిమెంటు పరిశ్రమ వారు, గ్రామ ప్రజలకు ఏమాత్రం సమాచారం లేకుండా ఆదివారం తెల్లవారే సరికే కూల్చి వేయడాన్ని అయా గ్రామాల ప్రజలు, హిందూ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నారు. హిందూ భక్తుల మనోభావాలకు సంభందించిన, సున్నితమైన దేవాలయాల అంశంపై రామ్‌కో పరిశ్రమ వారి అహంపూరిత నిర్ణయం పట్ల భక్తుల్లోను, మండల ప్రజల్లోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఒక ఆలయాన్ని కూల్చి వేసే సమయంలో ఇటు అధికారులను గానీ, అటు గ్రామపెద్దలను గానీ ఏమాత్రం సంప్రదించకుండా ప్రవర్తించడం వారి లెక్కలేని తనానికి నిదర్శనమంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో సోమవారం బిజెపి నాయకులు, జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘటనా స్థలానికి పెద్ద ఎత్తున చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కోవెలకుంట్ల సిఐ నారాయణరెడ్డి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని వారితో మాట్లాడి సర్దుబాటు చేశారు. అనంతరం బిజెపి, జనసేన పార్టీ నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రామ్‌కో పరిశ్రమపై పిర్యాదు చేశారు.

• వివరాలు 2లో

# విశ్వభారతి మెడికో కాలేజీలో.. విద్యార్థి ఆత్మహత్య..!

- కర్నూలు జిల్లా పెంచికలపాడులో ఘటన..
- ఆత్మహత్యకు కారణాలపై పోలీసుల ధర్యాప్తు









**కర్నూలు జిల్లా గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలో ఉన్న విశ్వభారతి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ మూడవ సంవత్సరం చదువుతున్న లోకేష్ (22) గత రాత్రి హస్టల్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలిసిన వెంటనే సహ విద్యార్థులు అక్కడికి వెళ్లి చూడగానే లోకేష్ మృతి చెందాడు. ఈ సంఘటన జిల్లాలో సంచలనంగా మారింది. నెల్లూరు జిల్లా కావలికి చెందిన లోకేష్ గత మూడేళ్ల నుంచి ఇక్కడి మెడికల్ కాలేజీలో మెరిట్‌పై సీట్‌ను సంపాదించి చదువులు సాగిస్తున్నాడు. గత రెండేళ్ల నుంచి తోటి విద్యార్థుల కంటే మంచి ర్యాంకులు తీసుకువస్తున్నట్లు సహవిద్యార్థులు తెలిపారు. మరో రెండేళ్లలో ఎంబిబిఎస్ పూర్తి చేసి లోకేష్ డాక్టరేట్ పొంది తన వారు కన్న కలలు నిజం చేస్తారన్న ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులకు ఆత్మహత్యతో ఆడియాశలు అయ్యాయి. ఎంతో భవిష్యత్ ఉన్న లోకేష్ అర్ధాంతరంగా చేసుకున్న ఆత్మహత్య సంఘటన అంతుపట్టని విషమంగా మారింది**

**గూడూరు, జులై 26 , ప్రభాతవార్త ః**
కాలేజీలో ఎప్పుడూ కూడా ర్యాగింగ్, అల్లర్లు వంటి చేష్టలు లేవు. కాలేజీలో లోకేష్ ఎవరితోను ఎక్కువగా మాట్లాడే వాడు కాడు. తోటి విద్యార్థులతో స్నేహ సంబందాలు కూడా అంతంత మాత్రంగానే ఉంటాడని సహ విద్యార్థులు తెలిపారు. ఇవి గాక ప్రేమ వ్యవహారాలు వంటి కారణాలు ఎవైనా ఉన్నాయా లేదా అనే కోణంలో పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఈ విషయం తెలిసిన వెంటనే కె.నాగలాపురం

2లో

## రోడ్డు ప్రమాదంలో.. మహిళ మృతి

**- ఇద్దరికి తీవ్ర గాయాలు**

**దేవనకొండ, జూన్ 26, ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఈదులు దేవరబండ గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. మద్దికెర గ్రామానికి చెందిన గొల్ల చంద్రశేఖర్ చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అయితే వారి తల్లి బజారమ్మకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో మద్దికెర నుండి టిఎస్ 07సి.ఎం 3817కారులో భార్య ప్రభావతి మరియు అదే గ్రామానికి చెందిన వ్యక్తితో కలిసి కర్నూలుకు వెళుతుండగా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల-ఈదుల దేవరబండ గ్రామాల మధ్య కారు టైరు పగిలి బోల్తా కొట్టడంతో బార్య ప్రభావతి(32) అక్కడికక్కడే మృతిచెందింది. మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భూపాలుడు తెలిపారు.

**క్షతగాత్రులను వరామర్శించిన మంత్రి గుమ్మనూరు జయరాం :-** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చెల్లెల చెలిమిల గ్రామానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వెళ్తుండగా ప్రమాదాన్ని గమనించి క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులను ప్రైవేటు అంబులెన్స్‌లో తరలించి వారికి అండగా నిలిచిన తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్‌ను అక్కడ ఉన్న వారు అభినందించారు.





## పల్లెల్లో ఉంటు.. ప్రజా సమస్యలు తీరుస్తా..

**- పల్లె నిద్రలో మాజీ ఎమ్మెల్యే భూమా**



**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తీరుస్తు ప్రజల అభిమానాన్ని చురగొంటు ప్రతిగ్రామాన్ని తిరిగి టిడిపి పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపుకు కృషిచేస్తానని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నార.సోమవారం టిడిపి పార్టీ అధిష్టానం ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ పథకంలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ఉద్దేశించిన పథకాన్ని నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామం పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఇంటింటికి తిరిగి ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకొని మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. టిడిపి ప్రభుత్వం అమలుచేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 సంవత ్సరాల పైబడిన మహిళలకు నెలకు రూ.1500లు, ప్రతిచిన్నారికి ఏడాదికి రూ.18000. ప్రతిరైతుకు ఏడాదికి రూ.20,000 అందిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి పూర్వ వైభవం తెచ్చేందుకు యువతనేత లోకేష్ యువగళం పేరుతో ప్రజలతో మమేకమై రాబోయే ఎన్నికలు టిడిపి ఏకపక్షంగా చేస్తున్నారని పేర్కొన్నారు. నాలుగు సంవత ్సరాల్లో జగన్ ప్రభుత్వం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిందని అరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను మరో బిహార్‌గా మార్చారన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు లక్ష్మీరెడ్డి, కోటి లింగారెడ్డి, లక్ష్మయ్య, టిడిపి పార్టీ పోల్ కో-ఆర్డినేటర్ కుందూరు శివరామిరెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్సార్ లా నేస్తంతో.. ప్రభుత్వ ఆర్థిక సాయం

: కర్నూలు జిల్లాలో 128 మంది జూనియర్ న్యాయవాదులకు లబ్ది
: రూ.23,15,000 లు బ్యాంకు ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం జమ : జిల్లా కలెక్టర్



2లో

**కర్నూలు, జూన్ 26, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లాలో వైఎస్సార్ లా నేస్తం పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి విడతగా 128 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు రూ.23,15,000/- లు బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. సోమవారం వైఎస్సార్ లా నేస్తం ద్వారా ఫిబ్రవరి 2023 నుంచి జూన్ 2023 వరకు ఐదు నెలలకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వైఎస్ఆర్ లా నేస్తం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుండి వీక్షించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఎమ్మెల్సీ డా.మధు సూదన్, పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి తదితరులు వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా న్యాయ విద్య పూర్తి చేసిన యువ లాయర్లు వృత్తిలో నిలదిక్కుకునేందుకు

## ప్రైవేట్ స్కూల్స్‌లో..
## ఫీజులు బాదుడే బాదుడు

- రేకులషెడ్డుల్లో ప్రైవేట్ పాఠశాలలు
- ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు



**మహానంది, జూన్ 26, ప్రభాతవార్త:**
ఫీజులు బాదుడే బాదుడు అన్నట్లు ఉంది. మహానంది మండలంలోని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల తీరు. వివరాల్లోకి వెళ్లితే మహానంది మండలంలో 5 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. అయితే విద్యార్థుల తల్లిండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించకుండా ప్రైవేట్ పాఠశాలలపై మక్కువ చూపుతున్నారు. ఇది అదునుగా భావించిన ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు గుంజుతు న్నారు. రాష్ట్ర ప్రభుత ్వం అన్ని ప్రైవేట్ పాఠశాలలకు నిర్ణిత ఫీజు విషయంలో అయితేనేమి వాటి విధి విధానాలకు సంబంధించిన జిఓను విడుదల చేసినప్పటికి ఆదిమాకు ఏమాత్రం సంబంధం లేన్నట్లుగా యజమాన్య పాఠశాలలు వ్యవహిరస్తు అధికమొత్తంలో ఫీజులు వసూలు చేస్తు అందినకాడికి దండుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల పాఠ్యపుస్తకాల నుండి నోటు బుక్కులు, డైరీ, బెల్టు, షూష్ అంటు కొత్త వ్యాపారానికి తెరతీశారు. అన్ని రకాల వస్తువులు తమ వద్దనే కోనాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే బయటి నోట్ బుక్కులు తక్కువ ధరకు వస్తున ్నప్పటికి మా వద్దనే తీసుకోవాలంటూ షరతులు పెట్టడంతో చేసేంది ఏమిలేక విద్యార్థుల తల్లిదండ్రులు అధిక ధరలకు కోనుకోవాల్సి ఉంటుంది. పాఠశాలల్లో విద్యార్థుల చదువులు రేకుల షెడ్డుల్లో ఉంటున్నాయి. పిల్లలకు టాయిలెట్స్ ఉండవు, ఆట స్థలాలు తాగునీరు ఉండవు ఫీజులు మాత్రం అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలకు ఏమేరకు అనుమతులున్నాయో చెప్పాల్సిన బాధ్యత విద్యాశాఖాధి కారులపై ఉంది. ఏది ఏమైనప్పటికి విద్యాశాఖాధికారులు సంబంధింత పాఠశాలలను తనిఖీ చేసి అలాంటి వాటిని చర్యలు తీసుకుంటారని అశిద్దాం.

## స్పందనతోనే సత్వర న్యాయం..: జిల్లా ఎస్పీ

: విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.. : స్పందన కార్యక్రమానికి 120 ఫిర్యాదులు....



**కర్నూలు క్రైమ్, జూన్26, ప్రభాతవార్త ః**
స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 120 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఆన్‌లైన్‌లో టాస్కులు ఇచ్చి కమిషన్ ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకోని మోసం చేశారని కర్నూలు కు చెందిన రాజేంద్రరావు ఫిర్యాదు చేశారు. గుంటూరుకు చెందిన ఎస్ ఎమ్ గ్లోబల్ సోల్యూషన్స్ వారు సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారని కర్నూలు నాగప్ప వీధికీ చెందిన రవి శంకర్ ఫిర్యాదు చేశారు. క్రెడిట్ కార్డుకు ఆన్ లైన్ లో సివిల్ స్కోర్ పెంచుతామని మోసం చేశారని కర్నూలు కల్లూరుకు చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. ఎల్ఐసి భీమా డబ్బులు ఇప్పించిన తర్వాత కమిషన్ ఖర్చుల పేరుతో ఒక వ్యక్తి డబ్బులు తీసుకుని మోసం చేశాడని దేవనకోండకు చెందిన హమతుల్లాబి ఫిర్యాదు చేశారు. పోలానికి వెళ్ళనివ్వకుండా రస్తా విష యంలో కొందరు అడ్డుపడుతున్నారనొ సి.బెళగల్ మండలం బురాం దోడ్డి గ్రామానికి చెందిన రాంబాబు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. డిఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు సిఐలు తదితరులు పాల్గోన్నారు.

## ఆ నిధుల బదాలాయింపు భారం.. మల్లన్నదే..!

: రాష్ట్రపతి పర్యటన వ్యయంలో అంతర్యమిది
: మల్లన్న సోమ్ము ప్రభుత్వ యంత్రాంగం చేతికి
: ఆడిట్ అభ్యంతరాలతో వెలుగులోకి...?

2లో





(ఫైల్‌ఫోటో)

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్26, ప్రభాతవార్త**
శ్రీశైలం ఓ మహపుణ్యక్షేత్రం శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లు నిత్యం దూప, దీప, నైవేధ్యములతో పూజింపబడుతుంటారు. శ్రీస్వామివారి దర్శన భాగ్యం కొరకు అయా రాష్ట్రల నుండి భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. ఆ దేవదేవుని దర్శించుకోని కన్నులారా విక్షించుకోని మమ్మును చల్లగా దీవించు స్వామి అని వేడుకుంటుంటారు. భక్తి పారవశ్యంతో ఆ శ్రీశైలగిరులు నిత్యం శివనామస్మరణతో మారమ్రోగుతుంటాయి. ఓంనమ:శివయా మంత్రం క్షేత్రం నలువైపులా శబ్దయంత్రాల ద్వారా భక్తులకు వినుపిస్తునే ఉంటుంది. ఈ యొక్క పుణ్యక్షేత్రంకు శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుంకునేందుకు సామాన్య భక్తులేకాక బారతదేశ, అయా రాష్ట్రాల పాలకులు, పీఠధిపతులు, ఉన్నాతాదికారులు వంటి వారు కూడా వస్తుంటారు. ఈక్రమంలోనే శ్రీశైలం మల్లన్నను దర్శించుకునేందుకు బారతదేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్మ మొదటిసారిగా రాష్ట్రపతి హోదలో డిసెంబర్ 26 వ తేదిన శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వచ్చిన సంగతి పాఠకులకు విధితమే. సదరు వీవిఐపీ అతిధ్య ఏర్పాట్లు చూసుకోవాల్సిన ప్రభుత్వ యంత్రాంగానికి నిధుల కోరత ఎదురైయింది. దీంతో ఆ భారం శ్రీశైలమల్లన ్న మీదే వేయడం అనివార్యమయింది. ఇంకేముంది.. జిల్లా సర్వోన్నతాధికారి అభ్యర్థన మేరకు శ్రీశైలదేవస్థానం ఆ వీవిఐపీ పర్యటన ఏర్పాట్ల వ్యయంకు సంబందించిన నిధులను మల్లన్న ఖజానా నుంచి బదలాయింపు చెసినట్లుగా తెలిసింది. దీంతో జిల్లా ఉన్నత యంత్రాంగం వీవిఐపీ పర్యటనకు మల్లన్న సోమ్మునే వినియేగించే పరిస్థితి అనివార్య మయింది. దీంతో సదరు వీవిఐపీ పర్యటనలో ఓవైపు దేవస్థానం కల్పించాల్సిన సదుపాయాలకు, మరోవైపు జిల్లా యంత్రాంగం చేయాల్సిన ఏర్పాట్లకు ఇరువైపులా మల్లన్న సోమ్మును వినియేగించాల్సిరావడం గమనార్హం. అయితే సదరు సోమ్ము బదలాయింపు, వినియేగింపు అంశాలపై అనుహ్యాంగా ఆడిట్ శాఖ నుంచి అభ్యంతరాలు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. శ్రీశైల మల్లన్న సోమ్ము రమారమి రూ.10 లక్షల వరకు దేవస్థానం నుండి సర్వోన్నతాదికారి నిధికి బదలాయింపు జరిగిన క్రమంలో పర్యటనలోని ఖర్చుల వివరాలన్ని జిల్లా



## కోడెద్దును చంపిన పెద్ద పులి
## భయాంధోళనలో

**కొత్తపల్లి, జూన్ 26, ప్రభాతవార్త:**
పెద్దపులి సంచారంతో మండలంలోని గిరిజన గ్రామాలైన బలపాలతిప్ప, జానాలగూడెం ప్రజలు భయాంధోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజామున బలపా ఆలతిప్ప గ్రామానికి చెందిన పశుల నారాయణ ఇంటి ఆవరణంలో కట్టేసిన కోడెఎద్దుపై పెద్దపులి దాడి చేసి చంపేసింది. ఆదివారం రాత్రి వర్షం కురువడంతో అందరం ఇంటిలో నిద్రించామని మేము బయట నిద్రించి ఉంటే మాపై పులి దాడి చేసేదని నారాయణ కుటుంబసభ్యులు ఆంధోళన వ్యక్తం చేశారు. గ్రామం చుట్టు ఫారం కంప చెట్లు పెరగడంతో పెద్దపులి జనవాసంలోకి వచ్చిందని, ఫారం చెట్లు తొలగించి మాకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరారు. మృతి చెందిన కోడెదూడను ఆత్మకూరు అటవిశాఖ అధికారులు పరిశీలించారు. పెద్దపులి దాడితోనే కోడెఎద్దు మృతి చెందిందని కొత్తపల్లి పశువైద్యాధికారిణి భవనేశ్వరి శవపరీక్ష నిర్వహించారు. మృతి చెందిన కోడెద్దును కాల్చి ఖననం చేశారు.



# విద్యార్థుల బాధ్యత తల్లితండ్రులు తీసుకోవాలి

**వెల్దుర్తి,జూన్26,ప్రభాతవార్త :** విద్యార్థుల బాధ్యత తల్లితండ్రులు సైతం తీసుకోవాలని ఎంఇఓ-2 రమేష్ అన్నారు.స్థానిక హరిజనవాడ ఎంపిపిఎస్ పాఠశాలలో సోమవారం హెచ్ఎం మహేశ్వరరెడ్డి అధ్యక్షతన విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బడి నుంచి ఇంటికి వెళ్లాక పాఠశాలలో ఏమి చెప్పారు.మీరు ఎంత వరకు నేర్చుకున్నారు.మీ హోంవర్క్ ఏమిటి అనే విషయాలను తల్లితండ్రులు సున్నితంగా విద్యార్థులతో మాట్లాడితే ఫలితం వసు _ందన్నారు.తల్లితండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని రూరల్,జూన్ 26,ప్రభాతవార్త :** ఆదోని ఎంహెచ్‌సి ఆసుపత్రి మరియు ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వం నియమ,నిబంధనల ప్రకారం ఆసుపత్రుల పరిసర ప్రాంతంలో పరిశుభ్రత చేయించుట ,డైట్‌మెనూ కాంట్రాక్టర్ ద్వారా అమలు చేయించుట,సెక్యూరిటీ, పరిశుభ్రత కార్మికులకు ప్రభుత్వ నియమ,నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ల ద్వారా వేతనం అందేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌ని బిజెపి జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు న్యాయవాది లోకేష్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్పందనలో నగర అధ్యక్షుడు మహదేవ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందుగౌడ్,ఉపాధ్యక్షుడు ముఖేష్,బాలాజీ,బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అంజయ్,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్,రాజేష్ తదితరులు పాల్గొనా న్నరు.

# జగనన్న సురక్షపై అవగాహన

**తుగ్గలి,జూన్ 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామ సచివాలయంలో సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు సచివాలయ పరిధిలోని వాలంటరీలు,గృహ సారథులు,సచివాలయ కన్వీనర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ కార్యక్రమం జూలై 1 నుంచి ప్రారంభమవుతుందని కావున సచివాలయ పరిధిలోని వాలంటరీలు, గృహసారథులు,కన్వీనర్లు కలిసి ఇంటింటి ప్రదర్శన చేసి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కార్తీక్,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,వైసిపి నాయకులు,కన్వీనర్లు, గృహసారథులు,మండల కోఆర్డినేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హుండీలు పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లిన దుండగులు

**దేవనకొండ,జూన్ 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయం నందు సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు అక్కడికి వెళ్లి శ్రీ స్వామి వారి హుండీలను మరియు స్టోర్ రూం నందు మరియు హుండీలను పగలగొట్టి వాటిలో ఉన్న డబ్బులను ఎత్తుకెళ్లారు. ఉదయాన్నే ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి,దేవాదాయ సిబ్బంది అక్కడికి వెళ్లి చూడగా హుండీలు పగలగొట్టి అందులో ఉన్న డబ్బులు చోరీ జరిగిందని గుర్తించి స్థానిక పిఎస్‌లో ఫిర్యాదు చేశారు.

# "పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల ఘనత సిఎం జగన్‌దే .."



**కొలిమిగుండ్ల, జూన్ 26, ప్రభాతవార్త :** గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అర్హత వుంటే చాలు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన అరుదైన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కోటపాడు గ్రామంలో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని గడప గడపకూ కార్యక్రమం 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. గ్రామసర్పంచ్ సుంకమ్మ, వైసీపీ నాయకులు ఈశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఓబులేషు తదితరుల ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అందని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి రెండు కళ్లుగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నారని, ఎమ్మెల్యే కాటసాని కొనియాడారు. గ్రామంలోని ప్రతి గడపకూ ఏదో ఒక సంక్షేమ పథకం తప్పనిసరిగా అందుతోందని అన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను ప్రజలు మరువకూడదని అన్నారు. అమ్మవడి, చేనేత, ఆసరా, జగనన్న విద్యాకానుక, విద్యా దీవెన, రైతు భరోసా, తదితర అనేక సంక్షేమ పథకాల ద్వారా, అవినీతికి తావు లేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లో నిధులు జమ చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధోనీఆల్‌ఫ్రేడ్, ఎంపిడిఓ ప్రసాదరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, నందిపాడు సర్పంచ్ గుర్విరెడ్డి, మీర్జాపురం సర్పంచ్ మహేశ్వరరెడ్డి,రామసుబ్బయ్య, గోపాల్‌రెడ్డి, బాస్కరరెడ్డి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**పత్తికొండ,జూన్ 26,ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,సిఐ మురళీ మోహన్,ఇన్‌స్పెక్టర్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విజయ్‌కుమార్,ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఎండి జప్రుల్లా,మండల న్యాయసేవాధికార సంస్థ పానెల్ అడ్వకేట్స్ సురేఖ బీ,మధుబాబు,సీనియర్ అడ్వకేట్ రమాదేవి,ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ కర్నల్ పెద్దైల్ ఫండ్ ఇండియా ఆర్గనైజేషన్ సూపర్‌వైజర్ రామాంజనేయులు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

:- జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ గోవిందరాజులు

**ఆలూరు,జూన్ 26,ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ గోవిందరాజులు అన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆదివారం విజయవాడలో స్టేట్ నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ అవార్డు కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున చైర్మన్ గోవిందరాజులు,శరన్నప్ప,వీరభద్రప్పలను అవార్డులకు ఎంపిక చేశారన్నారు. కర్నూలు జిల్లాలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించడంలో వీరు చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు

**కొత్తపల్లి జూన్26,ప్రభాతవార్త :** సప్తనదుల సంగమేశ్వర క్షేత్రంలో ఆషాఢమాసం సోమవారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ వేపదారు శివలింగానికి నదీజలంతో జలాభిషేకము, కుంకుమార్చన,పుష్పార్చన,రుద్రాభిషేకం,అన్నాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కావడంతో భక్తులు సంగమేశ్వరానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే పిడియాక్టు, క్రిమినల్ కేసులు

**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పిడియాక్టు అమలుచేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు పేర్కొన్నారు. సోమవారం డీలర్లు పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి డీలర్ లైసెన్స్ కనబడే విధంగా పెట్టాలని స్టాక్‌బోర్డు, స్టాక్ రిజిష్టర్‌లు అప్‌డేట్‌గా ఉంచుకోవాలని స్టాక్ రిపోర్టులు కార్యాలయానికి పంపాలని కొన్న ప్రతిరైతుకు బిల్లు విధిగా ఇవ్వాలని రిటైల్ విత్తన దుకాణదారులు వారి స్టాక్ లైసెన్స్‌లో ఉన్న గోడౌన్‌లో మాత్రమే ఉంచుకోవాలని ఆదేశించారు. పురుగుల మందుల దుకాణాల యజమానులు జిల్లా పరిధిలోనే వ్యాపారం చేయాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా అనుమతి పొంది జి-2 పొందిన 47 రకాల కంపెనీల ఉత్పాదకతలను మా త్రమే విక్రయించాలని తెలియజేశారు. ఎరువుల యజమానులు ఎమ్మార్పీల కంటే ఎక్కువ రేటుకు అమ్మకూడదని తెలిపారు. దుకాణ యజమానులు చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని అలా కాకుండా వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డీలర్లు వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మానికి అధర్మానికి రాబోయే ఎన్నికలు సూచిక

గడప గడపకు కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల విద్య, జూన్ 26, ప్రభాతవార్త :** మధ్యవర్థుల, దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాబోయే ఎన్నికల్లో ధర్మపక్షమైన వైయస్ఆర్‌సీపీకి అధర్మపక్షమైన టిడిపి పక్షానికి జరిగే ఎన్నికల్లో ధర్మమే గెలుస్తుందని ప్రజలు పలుకుతున్న పలుకులు ఇవి అని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గోస్పాడు మండలంలోని సత్యనారాయణపురం, తేళ్ళపూరి గ్రామాల్లో మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, రాష్ట్ర సోషల్‌మీడియా కో-ఆర్డీనేటర్ పిపి మధుసూధన్‌రెడ్డి, అధ్వర్యంలో కార్యక్రమాన్నినిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుతీరును వివరించారు. సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రభుత్వ పాలన పట్ల మహిళలు, యువకులు, వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. నవరత్నాలు అమలుచేస్తు పేద ప్రజల పాలిట అశాజ్యోతి అయిన ముఖ్యమంత్రి గెలుపుకు ప్రజల అశీస్సులు ఎప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. మాట తప్పని మడమ తిప్పని నేతగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. వైయస్ఆర్ ప్రభుత్వంలో నంద్యాల నియోజకవర్గం కోట్ల రూపాయాలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానాన్ని అశీస్సులను పొందామని శిల్పా పేర్కొన్నారు సమావేశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, ఎంపీపీ అర్థర్ సైమన్, సర్పంచ్ ప్రసాద్,ఎంపిటిసి భక్తవత్సల్యరెడ్డి, నారాయణ, అన్నయ్య, పూర్ణచంద్రరావు, ప్రభుత్వ అధికారులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# విశ్వభారతి మెడికో కాలేజీలో.. విద్యార్థి ఆత్మహత్య..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎస్.ఐ నాయక్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలపై సహా విద్యార్థులతో పాటు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ జగదీష్, కళాశాల లెక్చరర్లను ఆరాతీశారు. అనంతరం పోలీసులు నెల్లూరు జిల్లా కావాలిలో ఉన్న లోకేష్ తండ్రి బ్రహ్మానందరావుకు సమాచారం ఇచ్చారు. అనంతరం పోలీసులు పోస్టుమార్టం నిమ్మిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి భారీగా తరలి వచ్చిన సహా విద్యార్థులు :** పెంచికలపాడు మెడికల్ కాలేజీలో ఆత్మహత్య చేసుకున్న లోకేష్ మృత దేహానికి పోస్టు మార్టం చేసేందుకు కె.నాగలాపురం పోలీసులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తన మిత్రుని కడసారి చూడాలనే ఆతృతతో సహా విద్యార్థినీ,విద్యార్థులు భారీగా కర్నూలుకు తరలివచ్చారు.

# హిందువుల మనోభావాలపై రామ్‌కో సిమెంట్ వారి దాష్టీకం ..

**(మొదటి పేజీ తరువాయి ) :** గ్రామాల రైతులు, ప్రజలచే పూజలందుకుంటోంది. కాగా భక్తుల సౌకర్యార్థం గత నాలుగేళ్ల క్రితం చిన్నపాటి గుడిని దాతల సహకారంతో నిర్మించి, అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల పొలిమేర పెద్దమ్మ గుడి పక్కనే వున్న పొలాన్ని రామ్‌కో పరిశ్రమ వారు కొనుగోలు చేశారు. దీంతో గుడి అక్కడ వుంటే ఎప్పుడైనా ఇబ్బంది అనుకున్నారో ఏమో గానీ రాత్రికి రాత్రే గుడి కట్టడాన్ని తొలగించారు. వాస్తవానికి గుడి ప్రధాన రహదారికి పక్కనే వుంది. పొలానికి, గుడికి ఎటువంటి సంభంధం లేకపోయినా రామ్‌కో పరిశ్రమ వారు ఆలయాన్ని కూల్చి వేయడం దారుణమని పెట్నికోట గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ గుడి వల్ల వారికి ఇబ్బంది వుంటే, సంభంధిత అధికారులకు, లేదా గ్రామ పెద్దలకు తెలియజేయడం, కూల్చడానికి నోటీసులు ఇవ్వడం చేయాల్సి వున్నప్పటికీ ఎమాత్రం నిభంధనలు పాటించకుండా ఆలయాన్ని కూల్చి వేయడాన్ని బిజెపి పార్టీ, హిందూ సంఘాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి.

రామ్‌కోపై చర్యలు తీసుకోక పోతే ఉద్యమిస్తాం:- హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ ఆలయాన్ని కూల్చివేసిన రామ్‌కో సిమెంట్‌పై చర్యలు తీసుకోక పోతే ఉద్యమిస్తామని సిపిఎం నాయకులు దావీదు, జనసేన నాయకులు నాగేంద్ర, బిజెపి నాయకులు హెచ్చరించారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వెంటనే రామ్‌కోపై చర్యలు చేపట్టి గుడి నిర్మాణం చేపట్టాలని అధికారులకు పిర్యాదు చేశారు.

# వైఎస్సార్ లా నేస్తంతో.. ప్రభుత్వ ఆర్థిక సాయం

**(మొదటి పేజీ తరువాయి ) :** గాను రాష్ట్ర ప్రబుత్వం జూనియర్ న్యాయ వాదులకు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే సదుద్దేశంతో అక్టోబరు 2019 నుండి ఈ పథకం ప్రారంభించిందన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన న్యాయవాదులకు నెలకు 5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తూ వారికి చేయూత అందజేయడం జరుగుతుందన్నారు. జూనియర్ న్యాయవాదులు న్యాయ వృత్తిలో ఇంకా రాణించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్సీ డా.మధుసూదన్, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ యువ న్యాయవాదులకు ప్రబుత్వం అండగా ఉంటూ వైఎస్సార్ లానేస్తం పథకాన్ని అమలు చేస్తోందన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రబుత్వం అడ్వకేట్ జనరల్ ఆధ్వర్యంలో 100 కోట్లతో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసిందని, న్యాయవాదుల అవసరాలకు రుణాలు, గ్రూప్ మెడిక్లెయిమ్ పాలసీలు, ఇతర అవసరాల కోసం ఈ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే 25 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించిందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు రూ.23.15 లక్షల మెగా చెక్కును జూనియర్ న్యాయవాదులకు అందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ రమాదేవి, సీనియర్ న్యాయవాది సత్యనారాయణమ్మ, న్యాయవాది అర్సియా పర్వీన్, డిఎల్డిఓ బాలకృష్ణ, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ నిధుల బదాలాయింపు భారం మల్లన్నదే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సర్వోన్నతాదికారి కార్యలయం నుండి శ్రీశైలందేవస్థానం ఆడిట్ శాఖ కార్యలయంకు చేరినట్లు తెలిసింది.అయితే ఖర్చుల యొక్క బిల్లుల వివరాలను తెలిప్యారే సుమా వాటికి సంబందించిన రశీదులు మాత్రం జతపరచకపోవడంతో ఆడిట్‌శాఖ అభ్యంత రాలు చేసినట్లు తెలిసింది.అదే విధంగా జిల్లా కార్యలయం వారు మరో రూ.6 లక్షలు కూడా అదనంగా ఖర్చు జరిగినట్లు బిల్లును అడిట్‌శాఖకు పంపినట్లు తెలిసింది.ముందు పెట్టిన రూ.10 లక్షల బిల్లులకే సరియైన రశీదులు జతపరచకుండానే దస్తవేజులను పంపారు,మరో రూ.6 లక్షలకు సంబందించిన బిల్లులు పెట్టడం గమనార్హం.ఆడిట్‌శాఖకు సరియైన ఖర్చుల వివరాలు తెలపకపోవడంతోనే తిరిగి ఆడిట్‌శాఖ ఖర్చుల వివరాలను రశీదులతో సహ జతపరచాలని దస్తవేజు నకలను తిరిగి శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాదికారికి పంపినట్లు తెలిసింది.ఖర్చుల వివరాలను సరిగా పొందుపరచకపోవడంలో నిధులు ఖర్చు పెట్టడంలో ఏమైన అవకతవకలు జరిగాయా....? అన్న కోణంలో పలు అనుమానాలాకు తావీస్తుంది.వీవిఐపీ పర్యటనకు జిల్లా యంత్రాంగంకు నిధులను బదాలాయింపు చేసేందుకు దేవదాయశాఖ ఉన్నతాదికారుల అనుమతులు ఉన్నాయా...? జిల్లా అదికారుల నుండి వ్రాత మూలకంగా దేవస్థానం తీసుకోని బదలాయింపు చేసిందా...? లేక మౌఖిక ఆదేశాలతోనే నిధులు బదలాయింపు చేసిందా...? అనే ప్రశ్నలకు సమాదానాలు వెల్లడి కావాల్సి ఉంది.



**నిధుల బదలాయింపుపై ఈఓ లవన్న వివరణ:** నిధుల బదలాయింపై ప్రభాతవార్త చరవాణి ద్వార దేవస్థానం ఈఓ ఎస్.లవన్నను వివరణ కొరగా బారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటనకు వచ్చినప్పుడు నంద్యాల జిల్లా సర్వోన్నతాదికారి నిధికి పర్యటన ఖర్చుల నిమిత్తం రూ.10లక్షల నిధులను బదలాయింపు చేసిన సంగతి మాట వాస్తవమేనని శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న స్పష్టం చేసారు.బిల్లుల చెల్లింపులో ఆడిట్ అభ్యంతరాలు పెట్టిన మాట కూడా వాస్తవమేనని తెలిపారు.ఈ విషయం మాకు ఆడిట్ వారు అభ్యంతరాలు తెలపడంతో ఈ విషయంను కలెక్టర్‌కు కూడా తెలపడం జరిగిందని వివరించారు.జిల్లా యంత్రంగం వారు పెట్టిన బిల్లుల ప్రకారం ఇంకా మనమే కొంత మొత్తం చెల్లించాల్సి ఉందని పేర్కన్నారు.

# వలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు

**గోనెగండ్ల జూన్ 26 ప్రభాతవార్త :** మూడు గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఐదు వలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో నాగేష్ తెలిపారు.సోమవారం ఎంపీడీవో సమావేశం భవనం నందు వలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.పెద్దనేలటూరులో 3,గోనెగండ్లలో 1,వేముగోడులో 1 వలంటీర్ల పోస్టులు ఉన్నట్లు అందుకు గాను 9మంది దరఖాస్తు చేసుకోగా 7 మంది హాజరయినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో సూపర్‌ఇన్‌డెంట్ బాబు భాస్కర్,కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్‌కు ఈకేవైసీ తప్పనిసరి - ఏవో

**అవుకు,జూన్26,ప్రభాతవార్త:** అవుకు మండల వ్యవసాయాధికారి వి.అబ్దుల్‌హక్ మండలంలోని చనుగొండ్ల,సుంకేసుల రైతు భరోసా కేంద్రాలను సోమవారం సందర్శించారు.రైతుభరోసా కేంద్రాల్లోని రిజిష్టర్లను పరిశీలించి రైతులు పీఎం కిసాన్‌కు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన తెలియజేశారు.ఈనెల 28వ తేది వరకు గడువు ఉందని రైతులు ఇంకా ఎవరైనా ఈకేవైసీ ఇంకా పూర్తి చేసుకోకుంటే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు.రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీని పూర్తి చేసుకోవాలని పంటసాగు హక్కుదారుపత్రాలను ఉపయోగపడే రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణి,పఠాన్ నాయక్,రైతులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**చాగలమ ర్రి,జూన్26,ప్రభాతవార్త:** విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ రమణయ్య కోరారు.సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోటయ్య అధ్యక్షతన అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు మద్యానికి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.రోజు రోజుకు యువత గంజాయి,మత్తు మందులు,దుమపానం,ఖైనీ,గుట్కాల తోపాటు నాటుసారా,మద్యం వంటి వ్యసనాలకు బలవుతున్నారన్నారు.తద్వారా వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని తెలిపారు.ఈ వ్యసనాలకు దూరంగా ఉన్నట్లయితే వారి కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు.అనంతరం పాఠశాల నుండి పెద్దమకానం మీదుగా గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు,జీఎంఎస్‌ఏలు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధి నిర్ధాణకై ఇంటింటి సర్వే

**చాగలమ ర్రి,జూన్26,ప్రభాతవార్త:** మండలంలో కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందించేందుకు ప్రత్యేకంగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి తెలిపారు.సోమవారం చాగలమర్రి పట్టణంలోని 2వ వార్డులో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్ఠు వ్యాధి అనుమానితులను గుర్తించి వారికి వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మనోహర్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు,యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**బనగానపల్లె,జూన్26,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల కంకరగురెడ్డి జూనియర్ మరియు డిగ్రీ కళాశాల నందు సోమవారం ఉదయం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె సెబ్ ఎస్ఐ దౌలత్‌ఖాన్ మరియు సిబ్బంది,బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి ఎండి డాక్టర్ ఉమాదేవి మరియు కంకర గురెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడమే కాకుండా డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు.అదే విధంగా ప్రతి విద్యార్థి,యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని వారు సూచించారు.

# రూ.530 చెల్లింపుపై హోటల్ యజమాని, కస్టమర్‌ల మధ్య ఘర్షణ

**ఆదోనిటౌన్, జూన్26, ప్రభాతవార్త ;** రూ.530 చెల్లించి ఫుడ్ తీసుకోవాలని ఓ హోటల్ యజమాని కస్టమర్‌లకు సూచించగా వారి మధ్య మాటల యుద్ధం మొదలయ్యింది. ఒక్కసారిగా గొడవకు కారణమై ఒకరిపైనొకరు దాడి చేసుకుంటూ పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లిన ఘటన ఆదివారం రాత్రి ఆదోని పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ఆవకాయ రెస్టారెంట్‌లో యజమాని శ్రీనివాస్ ఫుడ్ ఆర్డర్ డబ్బులు రూ.530 చెల్లించి ఫుడ్ తీసుకోని పో అన్నందుకు కస్టమర్‌లు కమ్మిరెడ్డి, విష్ణురెడ్డి అనే వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. కమ్మిరెడ్డి అనుచరులు నానా దుర్భాషలాడుతూ కిచెన్‌లోకి లాక్కెళ్లి దాడి చేశారు. కమ్మిరెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఎఫజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. విష్ణురెడ్డి కేడీసీసీ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. గొడవపై ఆదోని టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీస్‌స్టేషన్‌లో ఇరువురిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

# రిజిష్టర్ కార్యాలయంలో ఈస్టాంప్ సేవల కేంద్రం ప్రారంభం

**శిరివెళ్ల జూన్ 26, ప్రభాతవార్త:** శిరివెళ్ల సబ్ రిజిష్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి సేవల కేంద్రాన్ని సీనియర్ అసిస్టెంటు అనిల్ కుమార్ సోమవారం ప్రారంభించారు. అన్‌లైన్ జ్యూడిషియల్ ఈ స్టాంప్‌లు ఈ కే ంద్రంలో అందుబాటులో ఉంటాయని నాన్ జ్యూడిషియల్ స్టాంప్‌ల బదులు ఈస్టాంప్‌లు జారీచేస్తారని ఆయన తెలిపారు. స్టాంప్‌ల ముద్రణ సరఫరా వల్ల కాలయాపన జరగకుండా ఈ విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తెచ్చిందన్నారు. సిఎస్‌సి నిర్వాహకుడు మహమ్మద్ బాష మాట్లాడుతూ నాన్ జ్యూడిషియల్ స్టాంప్‌ల కొరతకు ఈ స్టాంపింగ్‌తో చెక్ పెట్టవచ్చన్నారు. ఈస్టాంప్‌లు కొండంత అండగా మారనున్నాయన్నారు. అగ్రిమెంట్లు చేసుకునేందుకు వీలుగా అఫిడవిట్‌లు, రుణ అగ్రిమెంట్లు, ఇతర అగ్రిమెంట్లకు ఈస్టాంప్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**కల్లూరు, జూన్ 26, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు జేసిఎస్ ఇంచార్జీ అక్కిమి హనుమంతరెడ్డి అధ్వర్యంలో ప్రభుత్వ వాలంటీర్ల వ్యవస్థ గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి కాసేపు లబ్దిదారులతో మాట్లాడి సర్టిఫికెట్స్ పథకాల పరంగా సమస్యలు ఉంటే దానిని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కరించి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఫిర్యాదులు ఏమైనా ఉంటే క్యాంపుకు వారిని తీసుకువచ్చి అధికారుతో మాట్లాడి పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టారు. జేసిఎస్ ఇంచార్జీ అక్కిమి హనుమంతరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల వద్దకు సంక్షేమ పథకాలతో పాటు సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్దిదారులను ఈప్రజా సంక్షేమం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో 32వ వార్డు కార్పొరేటర్ సానే శ్రీనివాసులు, ఎంఎల్ఓ ఎఫ్ ఎఓ షబ్బీర్, సచివాలయ సిబ్బంది, అధికారులు, నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ అలవాట్లకు దూరంగా ఉండాలి

**మహానంది, జూన్ 26, ప్రభాతవార్త:** యువత డ్రగ్స్ అలవాట్లకు దూరంగా ఉండాలని మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం మహానందిలో విద్యార్థులతో ర్యాలీగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ మరియు గంజాయి, కొకైన్ వంటి వాటికి దూరంగా ఉండాలని డ్రగ్స్ రహిత సమాజం నెలకోల్పలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ఈకార్యక్రమానికి పూనుకున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులతో పోలీస్ స్టేషన్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ చంద్రశేఖర్, సలాం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షం పడితే అవస్థలే

**కొత్తపల్లి,జూన్26,ప్రభాతవార్త ;** మండలం లోని ఎదురుపాడు గ్రామంలో ఎస్సి కాలనీలోని ప్రధానరహదారిలో వర్షపునీరు నిలిచి కాలనివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చిన్నపాటి వర్షానికే ప్రధానరహదారి జలమయంగా మారుతుందని కాలనివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సోమవారం కురిసిన వర్షానికె రహదారిపై నీరు ఆగడంతో కాలనివాసులు ఇబ్బందులు పడ్డారు.అధికారులు స్పందించి మురుగుకాలువలు నిర్మించి సమస్య పరిష్కరించాలని కాలనివాసులు కోరుతున్నారు.

# చిన్నహోతూరు హాస్టల్‌కు దగ్గరలో ఉండే హాస్టల్ వార్డెన్ నియమించాలి

**ఆదోని రూరల్,జూన్ 26,ప్రభాతవార్త :** చిన్నహోతూరు హాస్టల్‌కు దగ్గరలో ఉండే హాస్టల్ వార్డెన్‌ను నియమించాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధణాపురం ఉదయ్,పిడిఎస్ఓ అశోక్‌లు అన్నారు. సోమవారం డిఎస్ఎఫ్,పిడిఎస్ఓ ఆద్వర్యంలో స్పందనలో సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమాల ప్రకారం ఒక హాస్టల్‌కు ఇంచార్జ వార్డెన్‌గా విధులు నిర్వహించేటప్పుడు కనీసం 30కి.మీల లోపలే ఉండాలన్నారు. కావున 30కి.మీల దగ్గరలో ఉండే వార్డెన్‌కు ఇంచార్ జ వార్డెన్ ఇచ్చి ప్రభుత్వ నియమాలను కాపాడాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్,పిడిఎస్ఓ నాయకులు గౌతమ్,హరి,సురేష్,పాండు తదితరులు పాల్గొన్నారు.

# బల్లేకల్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**ఆదోని రూరల్,జూన్ 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బల్లేకల్ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు,ప్రజా సంఘాల నాయకులు సోమవారం ఆదోని-మాధవరం రోడ్డుపై భైఠాయించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు,అధికారులు కానీ పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వల్ల నేటికీ తాగునీటికి నోచుకోవడం లేదన్నారు. చాలా వీధుల్లో సక్రమంగా నీరు సరఫరా కావడం లేదని సిఐటియు,కార్మిక సంఘం,డివైఎఫ్ఐ,ప్రజా సంఘాల ఆద్వర్యంలో మాధవరం రోడ్డుపై అరగంట సేపే భైఠాయింపు చేసి రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ మండల కార్యదర్శి వీరేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె లింగన్న,సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శ్రీకృష్ణలు మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టి తాగునీరు అందించాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆద్వర్యంలో నిర్వహించే ఆందోళనలకు ప్రభుత్వం,అధికారులు భాద్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఉరుకుందు, వీరేష్,నాగార్జున,డివైఎఫ్ఐ నాయకులు రమేష్,మహిళా సంఘం నాయకులు,గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డును పూర్తి చేసి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలి..!

**ఆదోని రూరల్,జూన్ 26,ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న బైపాస్ రోడ్డును పూర్తి చేసి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు,ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె లక్ష్మిరెడ్డిలు అన్నారు. సోమవారం సిపిఐ పట్టణ,మండల సమితి ఆద్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ,మండల కార్యదర్శులు ఎస్ సుదర్శన్,కల్లుబావి రాజులు అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలల క్రితం ఎమ్మిగనూరు రోడ్డు నుండి ఆలూరు రోడ్డు వరకు 8కి.మీలకు కేంద్రప్రభుత్వ నిధులతో రూ.80కోట్లతో ఆదోనిలో 100అడుగుల వెడల్పుతో ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రభుత్వ ఆద్వర్యంలో భూమిపూజ చేసి ఇంతవరకు పనులు చేపట్టకుండ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పట్టణానికి వ్యాపార రంగంలో మంచి గుర్తింపు ఉందని ఇతర రాష్ట్రాల వారు కూడా వలస రూపంలో పట్టణంలో అనేక రకాల వ్యాపారాలు కొనసాగిస్తున్నారన్నారు. అందుకే ఆనాడు పట్టణాన్ని రెండో బొంబాయిగా పేరు మార్చబడిందన్నారు. మంచి పేరున్న పట్టణానికి జనాభాకు అనుగుణంగా ఔటర్‌రింగు రోడ్డు ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని కోరారు. తక్షణమే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు విన్నవించడం జరిగిందన్నారు. ఆయన స్పందించి భూసర్వే చేయించి పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపుతూ బైపాస్ రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు విజయ్‌రాజు,బసాపురం గోపాల్, ఏఐటియుసి పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు వైటి భీమేష,వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు,సిపిఐ పట్టణ మండల సహాయ కార్యదర్శి నరసప్ప,లక్ష్మీనారాయణ, కుమారస్వామి,ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు రమేష్,అంజిత్ గౌడ్,ఇన్సఫ్ కమిటీ నాయకులు షేక్షావలి,హర్షద్,ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు కొత్తూరు ఈరన్న,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళి జీవితాలు నాశనం చేసుకోవద్దు

**మంత్రాలయం,జూన్ 26,ప్రభాతవార్త:** సమాజంలో ఉన్న ప్రజలు మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని మంత్రాలయం సిఐ శ్రీనివాసులు అన్నారు.సోమవారం నియోజకవర కేంద్రమైన మంత్రాలయంలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు.ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలను అలవాటు చేసుకొని తమ భార్య బిడ్డలను సైతం పట్టించుకోకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గంజాయి,కొకైన్,తంబాకు.పాన్‌మసాలా తదితర మాదక ద్రవ్యాలను సేవించరాదని తెలిపారు.వీటిని బహిరంగ మార్కెట్‌లో విక్రయించినా,కొనుగోలు చేసినా తీవ్ర నేరంగా పరిగణించాలి ్స ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వేణుగోపాల్‌రాజు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**ఆదోని రూరల్,జూన్ 26,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అఖండ అన్నారు. సోమవారం డివిజన్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని స్పందనలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా అఖండ మాట్లాడుతూ కళాశాలలు,స్కూల్స్ తెరిచి నెలకావస్తున్నా ఇంతవరకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు విడుదల చేయలేదన్నారు. ఆదోనికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వచ్చి విద్యాకానుక కిట్లను విడుదల చేసినా ఇంతవరకు పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందలేదన్నారు. విద్యాహక్కు చట్టం జీఓ నం.1 ప్రకారం 1'/.30ప్రకారం 30మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి కానీ స్కూల్స్‌లో వందమందికి ఒక ఉపాధ్యాయుడు లేని పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించని యడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునీల్,ఉరుకుందు,హరి,ప్రేమ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారిణిగా డాక్టర్ జి ప్రతిమ

**తుగ్గలి,జూన్ 26,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య అధికారిణిగా డాక్టర్ జి ప్రతిమను ప్రభుత్వం నియమించింది. గతంలో ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారిణి డాక్టర్ ద్రాక్షాయని సాధారణ బదిలీలో భాగంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళ్లారు. దీంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,సకినేటి మండలం,మోరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా పనిచేస్తున్న డాక్టర్ జి ప్రతిమను సాధారణ బదిలీల్లో తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిణిగా ప్రభుత్వం నియమించింది. దీంతో సోమవారం డాక్టర్ జి ప్రతిమ కర్నూలులోనే డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో రిపోర్టు చేసుకున్నారు. అనంతరం తుగ్గలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్(డిడిఓ) ఆద్వర్యంలో డాక్టర్ జి ప్రతిమకు వైద్య సిబ్బంది స్వాగతం పలికారు.

# మార్కెట్‌యార్డు కమిటీ మెంబరుగా ప్రమాణ స్వీకారం

**బండిఆత్మకూరు, జూన్ 26, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన నందగారి పద్మావతమ్మ సోమవారం ఆత్మకూరు మార్కెట్‌యార్డు కమిటీ మెంబరుగా ప్రమాణస్వీకారంచేశారు. ఈసందర ్భంగా పద్మావతమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషిచేస్తానని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మద్దిలేటి, నందగారి శివయ్య, బాబుష, బాబురావు, దాసులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**శిరివెళ్ల జూన్ 26, ప్రభాతవార్త:** ప్రపంచ మాధక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం గంగుల తిమ్మారెడ్డి డిగ్రీ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ డా.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఎస్ఐ సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. మాధక ద్రవ్యాలను సేవించిడం వచ్చు దుష్పరిణామాల గురించి వివరించారు. యువత మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మా భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోండి

**తుగ్గలి,జూన్ 26,ప్రభాతవార్త :** మా భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని గాజుల వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామానికి చెందిన గాజుల వెంకటేశ్వర్లు స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ రవికి వినతిపత్రం అందచేశారు. అలాగే ఎంపిడిఓ సావిత్రికి వినతిని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్నగిరి గ్రామంలో సర్వే నంబర్ 381,253భూమిలో 80సం॥లుగా తమ పితురుల కాలం నాటి నుండి తాము వంట చెరుకు,పశుగ్రాసం ,పశువుల పెండ,దిబ్బలు వేసుకుని తమ కుటుంబాలు జీవనం కొనసాగిస్తుండేవన్నారు. అలాగే మా నాలుగు ఇళ్లకు సంబంధించి వర్షపునీరు,డ్రోన్లు నీరు,బాత్‌రూం గుంతలు మా పూర్వీకుల కాలం నుండే మా ఇంటికి వెనుక వాకిలి,అలాగే రస్తా ఇంటి వెనుక భాగంలోనే ఉండేవన్నారు. అయితే తాము గత ఐదేళ్ల నుండి ఖాళీ స్థలం ఉంచినందుకు మా పక్క స్థలంలో ఉన్న నేసే గోరంట్ల సుబ్బన్న కుమారుడు గోరంట్ల సత్యనారాయణ అనే వ్యక్తి మాపై దౌర్జన్యం చేసి మా స్థలంను ఆక్రమించుకున్నారన్నారు. దీంతో తమరు మా మీద దయవుంచి మా స్థలంను పరిశీలించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

# ఎరువుల దుకాణాల్లో తనిఖీ

**మహానంది, జూన్ 26, ప్రభాతవార్త:** మహానంది మండలం గాజుల పల్లెలో ఎరువుల,పురుగుమందుల దుకాణాల్లో మండల వ్యవసాయశాఖాధికారి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాదారులు అనుమతులు ఉన్న ఎరువులను మాత్రమే అమ్మాలని నిషేధిత పురుగుమందులు అమ్మినవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గాజులపల్లె గ్రామంలో పలు ఎరువుల దుకాణాలను తనిఖీచేసినట్లు తెలిపారు. ఎమ్మార్పీ ధరలకు ఎరువులను విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినట్లయితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# చరిత్రకు శ్రీకారం డ్రైనేజి నిర్మాణం

– భూమి పూజ చేయిస్తున్న సర్పంచ్ వుశేన్‌బీ గుర్రప్ప

**శిరివెళ్ల జూన్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోటపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ వుశేన్‌బీ గుర్రప్ప చరిత్రకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి ప్రధాన సమస్యగ మారిన మురికినీరు పంట పొలాలకు నీరు పెట్టి వదిలిన వృదా జలాల సమస్య నుండి గ్రామాన్ని గట్టెంక్కించే చర్యలను ముమ్మరం చేశారు. మురికినీటి ప్రవాహంతో పాటు దుర్వాసన వేదజల్లే వృదా జలాల నుంచి గ్రామ ప్రజలకు ఎలాగైనా శాశ్వత పరిష్కారంచూపాలన్న కృషి పట్టుదలతోల సర్పంచ్ భారీ డ్రైనేజి నిర్మాణానికి నడుం బిగించారు. ఆళ్లగడ్డ శాసన సభ్యుల గంగుల బిజేంద్రారెడ్డి గ్రామ వైసీపీ సీనియర్ నేత వంకదార సుబ్బ సత్యనారాయణ తదితర నాయకుల అదేశాల మేరకు 15వ ఆర్థికసంఘం నిధులను ఖర్చుచేసి శాశ్వత పరిష్కారం చూపేందుకు సిమెంటు కాంక్రీట్ ద్వారా డ్రైనేజి నిర్మాణం చేపట్టేందుకు భూమి పూజ చేశామని స్పర్పంచ్ ఉశేన్‌బి గుర్రప్ప తెలిపారు. వైసీపీ పార్టీ పెద్దల సహకారంతో నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లో అలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తిచేసి గ్రామ ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు.

# మైనర్ బాలికపై హత్యాచారం జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కర్నూలు న్యూసిటీ, జూన్ 26, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా గొనెగండ్ల మండలం, గంజిహల్లి గ్రామం నందు ఈనెల 19న ఉప్పన సామిజిక వర్గానికి చెందిన 14 సంవత్సరాల మైనర్ బాలికపై ఇదే గ్రామానికి చెందిన తెలుగు బడేసాహెబ్ హత్యాచారం చేయడం జరిగింది. నిందితుడి భార్య బొడేమ్మ ఈహత్యాచారం చేయడానికి బాలికను బహిర్భూమికి తీసుకెళ్లింది. ముందు వేసుకున్న పథకం ప్రకారం అక్కడే ఉన్న భర్త తెలుగుబడేసాహెబ్ అమ్మాయిని హత్యాచారం చేయడం జరిగింది. మైనర్ బాలికపై హత్యాచారానికి సహకరించిన చిన్న అయ్యన్న తండ్రి చిన్నన్న, శ్రీను తండ్రి చిన్న అయ్యన్న, బెస్త దర్గయ్య తండ్రి పత్తికొండ రాముడు ముగ్గురిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం బిసి సాధికార కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. బాలిక తల్లిండ్రులు కర్నూలు జిల్ల కలెక్టరుకు ఫిర్యాదు చేసేందుకు బయలుదేరేందుకు సిద్దపడగా విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ వారిని అడ్డుకోవడం జరిగింది. దీనిని తెలుగుదేశం పార్టీ బిసి సాధికార విభాగం తరుపున తీవ్రంగా ఖడ్డిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికారణంగానే నేరస్థులు విచ్చలవిడిగా అడ్డు అదుపులేకుండా ఈవిధంగా మహిళలపై హత్యాచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. బాధిత బాలికకు న్యాయం చేకూర్చాలని హత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని సహకరించిన ముగ్గరిని వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. బాలిక కుటుంబాన్ని అదుకొని బాలిక విద్యాభ్యాసానికి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందించాలన్నారు.

# నత్తనడకన నాడు-నేడు పనులు

**మద్దికెర,జూన్ 26,ప్రభాతవార్త :** ఏపి మోడల్ స్కూల్‌లో నాడు-నేడు పనులు నత్తనడకన సాగుతున్నాయని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కడవల రవికుమార్ అన్నారు. సోమవారం ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంపిడిఓ నరసింహమూర్తికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కడవల రవికుమార్ మాట్లాడుతూ ఏపి మోడల్ స్కూల్‌కు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల స్కూల్‌కి సంబంధించిన బాలికల వసతి గృహం ఉన్నందున రక్షణ పరమైన సమస్యలు వస్తున్నాయని చాలాసార్లు బాలికలు కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు. అలాగే స్కూల్ ముందే యడవలికి సంబంధించిన ప్రధాన రహదారి ఉండడం వల్ల పిల్లలకు తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా అగ్రహారం గ్రామంలో కూడా నాడు-నేడు పనులు చాలా నిదానంగా జరగడం వల్ల విద్యార్థులు చదవడానికి గదులు లేక ఇబ్బందికరంగా మారిందన్నారు. వెంటనే నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశీ,మండల ఉపాధ్యక్షుడు మోహన్, సుమంత్,డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు రఫీ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం,ఉపాధ్యాయులకు సన్మానం

**పత్తికొండ,జూన్ 26,ప్రభాతవార్త :** పట్టణంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు సరోజమ్మ,ఉపాధ్యాయులు ధనలక్ష్మి,అస్మత్,మల్లీశ్వరి, విజయకుమారి, సులోచనభాయ్,బేబీ,శారద,శ్రీకళ,ఫిర్దోజ్,రేణుకలు బదిలీ కావడంతో వారిని ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకమ్మ ఆధ్వర్యంలో సోమవారం శాలువా,పూలమాల కప్పి సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రస్తుత హెచ్‌ఎం వెంకమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో కొనసాగడం పూర్వజన్మ సుకృతమన్నారు. చదువు చెప్పిన టీచర్లను పిల్లలు వారు జీవించి ఉన్నంత కాలం గుర్తు పెట్టుకుంటారని ఆమె అన్నారు. వీరి విద్యా సేవలను పత్తికొండ పిల్లలు మరువలేరని వారన్నారు. ఎస్‌టియు నాయకులు సత్యనారాయణ,రాజశేఖర్,విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఎల్లార్తి దర్గాలో దోపిడీని అరికట్టండి..

– గుత్తేదారులు,వక్ఫ్‌బోర్డు అధికారులు కుమ్మక్కు

**హొళగుంద,జూన్ 26,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన షేక్షావలి,షాషావలి దర్గాలో నిలువుదోపిడీని అరికట్టాలని ఎల్లార్తి గ్రామస్తులు,ముజావర్లు కోరుతున్నారు. సోమవారం ఎల్లార్తి దర్గాలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముజావర్లు దర్గప్ప తదితరులు మాట్లాడుతూ గత 400సం॥ల నుండి దర్గాలో ముజావర్లుగా ఉన్నామని 2014నుండి తమను పక్కన పెట్టి ఎల్లార్తి దర్గాను గుత్తేదారులు తమకు కావాల్సిన ముజావర్లను పెట్టుకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. వక్ఫ్‌బోర్డు నుండి ఎల్లార్తి దర్గాలో నిలువుదోపిడీ ప్రారంభమైందని నాటి నుండి నేటివరకు వక్ఫ్‌బోర్డు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఒక్కోదానికి ఒక రేటు పెట్టి దర్గా పేరిట జంతు బలిదానం చేయడానికి రూ.1100లు,గెస్ట్‌హౌస్‌కు రూ.5వేలు,మట్టికాయలు రూ.500లు,తాయత్తులకు రూ.150లు,తలనీలాలకు రూ.100లు చొప్పున వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే భక్తులకు కేవలం రూ.50లకే ఇవ్వాల్సిన వసతి గదులు రూ.500లకు పెంచి భక్తులను నిలువుదోపిడీచేసి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు. అలాగే కొంతమంది భక్తులు స్వామి వారి పేరిట దర్గాకు విరాళాలు అందచేస్తే వాటిని కూడా స్వాహా చేస్తున్నారన్నారు. ఎల్లార్తి షేక్షావలి,షాషావలి తాతలను దర్శించుకునేందుకు మన రాష్ట్రం నుండే కాక తెలంగాణ,కర్ణాటక,తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని దానిని ఆసరాగా చేసుకుని గుత్తేదారులు,వక్ఫ్‌బోర్డు అధికారులు కుమ్మక్కై వచ్చిన భక్తులను నిలువుదోపిడి చేసి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. కోట్లలో ఆదాయం ఉన్నా దర్గా అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. ఎల్లార్తిలో జరిగే దోపిడీ ప్రతిఒక్కరికి తెలిసిన విషయమేనని అయితే ఎవరు కూడా నోరు మెదపలేకపోతున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎల్లార్తి దర్గాలో అవినీతిపై పూర్తి విచారణ చేపడితే నిజాలు బయటకు వస్తాయని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీశైలం నీటిముంపు నిర్వాసితులైన అవార్డుదారులకు నోటీస్‌లు జారీ

**పగిడ్యాల, జూన్ 26,ప్రభాతవార్త :** శ్రీశైలం నీటిముంపు నిర్వాసితులైన అవార్డు దారులకు నష్టపరిహారం లోక్‌అథాలత్ ద్వారా 2014లో రూ. 12కోట్లు మంజూరు కావడం జరిగింది. మండలంలోని బీరవోలుకు చెందిన 529మంది అవార్డుదారులకు సంబంధించి నష్టపరిహారం అందజేసేందుకుగాను స్పెషల్ కలెక్టర్ అదేశాలమేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ తహశీల్దార్ రాధ, విజయలక్ష్మిలు నిర్వాసితులైన అవార్డు దారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డు దారులు మృతి చెందినట్లైతే మృతునికి సంబంధించి అభ్యంతరంలేని ధృవపత్రాలు. కుటుంబసభ్యుల వివరాలుగల ధృవపత్రాలు అందజేయాలన్నారు. నోటీస్‌లు అందజేసిన అనంతరం మృతి చెందినవారి వారి ధృవపత్రాలను, కుటుంబసభ్యుల వివరాలు స్పెషల్ కలెక్టర్ గజిట్‌నోటిఫికేషన్ పబ్లిష్‌చేస్తారన్నారు. లోక్ అథాలత్ కమిటీ సభ్యులు జెడ్జీకి అందజేయగా వారిపేరుమీత ఉన్న రూ. 12కోట్లు అవార్డు దారులకు నష్టపరిహారం అందజేయడం జరుగుతుందనీ డిప్యూటీ తహశీల్దార్ రాధ, విజయలక్ష్మిలు తెలిపారు. సీనియర్ అసిస్టెంట్‌లు రాధమ్మ, రాజేశ్వరి, బీరవోలు గ్రామానిక చెదిన అవార్డు దారులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష సర్వే వేగవంతం చేయండి

**హాలహర్వి,జూన్ 26,ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి జగనన్న సురక్ష సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి నిరంజన్ కుమార్,సర్పంచ్ మోక మల్లిలు అన్నారు. సోమవారం విరుపాపురం సచివాలయంలో జగనన్న సురక్ష సర్వేపై వాలంటరీలకు,సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటరీలు,సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అన్న విషయంపై సర్వే నిర్వహించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే అర్హులైన వారికి జగనన్న ఇళ్లు, వైఎస్సార్ ఫించన్,అమ్మఒడి,రైతుభరోసా తదితర సంక్షేమ పథకాలు అందిన వారి వివరాలు కూడా డేటాలో ఎంట్రీ చేయాలని వారు సూచించారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులకు కుల,ఆదాయ,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్‌లు ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులు,వాలంటరీలు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతిరోజు సచివాలయం నిర్వహించే స్పందన కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని వారు సూచించారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శివజ్యోతి,మహిళా పోలీస్ శ్రీలక్ష్మి,అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ, సచివాలయ కన్వినర్ అయ్యాళప్ప,వాలంటరీలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**ఆదోని,జూన్ 26,ప్రభాతవార్త :** నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని టిడిపి మాజీ ఇంచార్జ గుడిసె కృష్ణమ్మ,సీనియర్ నాయకులు మదిరె భాస్కర్‌రెడ్డి, మాన్వి దేవేంద్రప్పలు అన్నారు. టిడిపి ఆద్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 23,180హెక్టార్ల భూమిలో రైతులు పత్తి సాగు చేశారని రైతులు నాసిరకం, నకిలీ పత్తి విత్తనాలు వలన తీవ్రంగా నష్టపోయారన్నారు. నాసిరకం పత్తి విత్తనాలు వేయడం వలన పంట ఏపుగా పెరిగింది కానీ దిగుబడి రాలేదన్నారు. ప్రతిరైతుకు ఒక హెక్టారుకు రూ.20వేల వరకు ఖర్చు వచ్చిందన్నారు. గత ఏడాది నవంబరులో రైతులే స్వచ్ఛందంగా షాపుల ముందు ధర్నా చేసి వారి నిరసన తెలియజేశారన్నారు. స్వయంగా ఎమ్మెల్యే రైతులను ఇంటికి పిలిపించుకుని నష్టపరిహారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే అప్పటి కలెక్టర్ కూడా రైతులు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. కావున నకిలీ పత్తి విత్తనాల వలన నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం తరుపున నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామస్వామి, సోమశేఖర్‌రెడ్డి,వడ్డేమాన్ గోపాల్,మాజీ ఎంపిపి మురళీ,మాజీ సర్పంచ్ కారుమంచప్ప, నారాయణపురం షేక్షావలి,సాదిక్‌వలి,శివయ్యస్వామి,వాల్మీకి నగర్ రాముడు,మల్లేష్,వైపి భరత్‌కుమార్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి

**ఆలూరు,జూన్ 26,ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి పోతురాజు అన్నారు. సోమవారం ఎస్‌ఎఫ్ఐ ఆద్వర్యంలో కళాశాల నుండి విద్యార్థులతో కలిసి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం ముందు ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించలేమంటూ ప్రభుత్వం చెప్పడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. గత మూడేళ్లుగా పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడంతో పేద,మద్య తరగతి కుటుంబ విద్యార్థులు పుస్తకాలను కొనలేక చదువుకు దూరం అవుతూ,డ్రాప్‌ఔట్ అయి విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత శాతం తగ్గిపోయిందన్నారు. మరోపక్క కళాశాలలో అధ్యాపకులు లేకపోవడంతో ఇబ్బందిగా మారిందన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేసి తక్షణమే ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలని, ఇంటర్మీడియట్ విద్యాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్‌ఎఫ్ఐ నాయకులు గోవర్ధన్,ఎస్‌ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు ధనుంజయ,రశీద్,విష్ణుకుమార్,నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండలో స్టేట్‌బ్యాంక్ ఏర్పాటు చేయాలి

:- డివిఎంసి మెంబర్ కాకర్ల శాంతికుమార్

**దేవనకొండ,జూన్ 26,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో స్టేట్‌బ్యాంకును ఏర్పాటు చేయాలని సోమవారం కర్నూలు జిల్లా స్టేట్‌బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్,పరిపాలనాధికారి లేఖామీననను కర్నూలు జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీ మెంబర్(డివిఎంసి) మరియు టెలిఫోన్ అడ్వైసరీ కమిటీ(టిఏసి)మెంబర్ కాకర్ల శాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ దేవనకొండ మండలం జిల్లాలో రెండో పెద్ద మండలమని అయితే మండలంలో ఇంతవరకు ఒక నేషనల్ బ్యాంకు కానీ స్టేట్ బ్యాంకు కానీ లేకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ఒకే ఒక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉండడం వలన రైతులు,ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారి సమస్యలను దృష్టిలో ఉంచుకుని స్టేట్‌బ్యాంకును ఏర్పాటు చేయాలని కోరారు. దేవనకొండ మండలంలో నేషనల్ బ్యాంక్,స్టేట్‌బ్యాంకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరియు జిల్లా కలెక్టర్‌ల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని తెలియజేశారు.

# పశువుల మేత భూమిని(గ్రేస్‌ల్యాండ్) కాపాడండి

**నందికొట్కూరు,జూన్ 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో సర్వే నెం.345/ఏలో పూర్వం నుండి పశువులను, వేల సంఖ్యలో గొర్రెలు మేపుకునేందుకు ప్రభుత్వం 500 నుండి 600 ఎకరాల భూమిని కేటాయించిందని దానిని కొంత మంది సాగు పేరుతో ఆక్రమించుకుంటున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని గొర్రెల పెంపకం దారులు తహసిల్దార్ రాజశేఖర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. సోమవారం గొర్రెల పెంపకం దారులు, రైతులు స్తానిక రెవెన్యూ కార్యాలయం మాట్లాడుతు పెద్దలు, అధికారుల సహకారంతో జీవాలకు మేత కొరకు వందలాది ఎకరాలు ఏర్పాటు చేశారని నేడు ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నదని దీనిపై గతంలో కూడ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కావున సంభంధిత ఉన్నతాధికారులు ఇప్పటికైన స్పంధించి పశువులకు కేటాయించిన భూమి ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని వారు కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

**ప్యాపిలి జూన్26(ప్రభాతవార్త):** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని సిఐ శ్రీరాములు కోరారు. మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత ్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పూర్తి మాదకద్రవ్యాలను నివారించి డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని సూచించారు. మాదక ద్రవ్యాలను వినియోగించడం, విక్రయించడం నేరమని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి వాటి బారిన పడకుండ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని స్పష్టం చేశారు. మత్తు పదార్థాలకు పిల్లలు అలవాటు పడకుండ చూడాల్సిన బాధ్యత తల్లిత ండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జలదుర్గం ఎస్సై విజయ్‌కుమార్, ఎఎస్సై శ్రీనివాసులు, విద్యార్థీ, విద్యార్థీనీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలి

**గోనెగండ్ల జూన్ 26 ప్రభాతవార్త :** విద్యార్థులు మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలని ఎమ్మిగనూరు రూరల్ సీఐ మోహన్‌రెడ్డి,ఎస్ఐ తిమ్మారెడ్డి కోరారు.సోమవారం అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థలకు యువత అలువాటు పడి చాల మంది అనారోగ్యం పాలవుతున్నారని వారు తెలిపారు.మత్తు పదార్థలవల్ల శరీరంలోని ముఖ్యమైన బాగాలు చెడిపోయి అనారోగ్యం పాలవుతున్నారని వారు తెలిపారు.హత్యలు,మానభంగాలు,అఘాయిత్యాలు మత్తు లోనే చేస్తున్నారని దేశానికి వెన్నుముక అయిన యువత ఈ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కోరారు.అనంతరం పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్,ప్రశంశాప త్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోండి

**బేతంచెర్ల,జూన్26,ప్రభాతవార్త:** బక్రీద్,తొలిఏకాదశి పర్వదినాలను సోదరభావంతో ముస్లింలు, హిందువులు ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలని ఎస్ఐ శివశంకర్ నాయక్ శాంతి కమిటీ ప్రతినిధులకు సూచించారు.సోమవారం శాంతి కమిటీలోని ముస్లిం పెద్దలను,హిందువులను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమావేశపరచడం జరిగింది.ఎవరు ఆచార సాంప్రదాయాల ప్రకారం ఇతరులకు ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా పండుగలను నిర్వహించుకోవాలని అందుకు ఇరువర్గాల పెద్దలు బాధ్యత వహించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో మండల ఖాజీ నూర్ అహమ్మద్,ముర్తుజావలి,గౌరు ఉసేన్‌రెడ్డి,చంద్రమౌళీశ్వరరెడ్డి,మురళీకృష్ణ,పలువురు ముస్లిం,హిందు పెద్దలు పాల్గొన్నారు.

# గుంటూరుకు తరలివెళ్లిన ఏఐవైఎఫ్ నాయకులు

బేతంచెర్ల,జూన్26,ప్రభాతవార్త: రాష్ట్రస్థాయిలో యువజన,విద్య,ఉద్యోగ,ఉపాధి,వైజ్ఞానిక,సాంస్కృతిక శిక్షణ తరగతులకై బేతంచెర్ల ఏఐవైఎఫ్ నాయకులు సోమవారం తరలివెళ్లారు.ఈనెల 27వ తేది నుండి 30వ తేది వరకు జరిగే ఈ శిక్షణ తరగతుల్లో ప్రజానాట్యమండలి కళాకారులు,పలువురు మేధావులు,నాయకులు పాల్గొని నూతన నాయకత్వ లక్షణాలను యువజనుల్లో నింపేందుకు శిక్షణ తరగతులు ఉపయోగపడనున్నాయని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ తెలిపారు.అందుకుగాను మండలం నుండి భారీ ఎత్తున ఏఐవైఎఫ్ నాయకులు తరలివెళ్లారన్నారు.



# నూతన తహసీల్దార్‌గా సుభద్రమ్మ

**చాగలమర్రి,జూన్26,ప్రభాతవార్త:** చాగలమర్రి మండల నూతన తహసీల్దార్‌గా సుభద్రమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పగిడ్యాల మండల డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్న సుభద్రమ్మ పదోన్నతి పొంది చాగలమర్రి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు,రైతులకు అందుబాటులో ఉంటూ రెవెన్యూపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# మాజీ సర్పంచు గాలిపుల్లారెడ్డి పరామర్శించిన బిసి



**కోవెలకుంట్ల , జూన్ 26,ప్రభాతవార్త :** గుంజలపాడు గ్రామ మాజీ సర్పంచు తెలుగు దేశం నాయకుడు గాలిపుల్లారెడ్డి వృద్యాప్యము మీద పడటము ఇంటి వద్ద ఉన్న అతనిని మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి పరామర్శించారు. సోమవారము కోవెలకుంట్ల మండలం లోని గుంజలపాడు గ్రామంలోని గాలి పుల్లారెడ్డి ఇంటి వద్ద మాజీ యంయల్ఎ బిసి చేరుకుని అయన అరోగ్య పరిస్థితిపై అరా తీశారు. గతంలో గ్రామానిక సర్పంచుగా పని చేయడమే కుండా తెలుగు దేశం పార్టిలో సీనియర్ నాయకుడుగా కొనసాగుతున్న పుల్లారెడ్డిని బిసి పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన సతీష్‌రెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డి గుండెకు సంబందించిన శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద ఉండగా అయనను కూడా బిసి పరామర్శించారు.ఈయన వెంట పొట్టిపాడు సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, పొట్టిసుబ్బారెడ్డి,మురళధరరెడ్డిలు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**చాగలమర్రి,జూన్26,ప్రభాతవార్త:** మండల ప్రజలు పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ రమణయ్య సూచించారు.సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ హిందు,ముస్లిం సోదరులు ఐకమత్యంగా మెలగాలన్నారు.పండుగలు ఏవైనా అందరు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ఖాజీ యూనస్,మల్లికార్జున,అనిఫ్,గుత్తి నరసింహులు,జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర్లకు పల్లకిసేవ కార్యక్రమం

**బనగానపల్లెరూరల్,జూన్26,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామివార్లకు సోమవారం ఆలయ పరిసరాల్లో శాస్త్రోక్తంగా మరియు వైభవపేతంగా పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించి పల్లకి నందు కూర్చుండబెట్టి నందిమండపంలో వేయించేపుచేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ ఉమామహేశ్వర్ల ఉత్సవమూర్తులకు పల్లకిసేవను నిర్వహించారు.పల్లకి సేవలో పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ అర్చకులు మహేష్‌శర్మ,లోకనాథ్,దేవుడు,ఆలయ సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**ఆదోనిటౌన్, జూన్26, ప్రభాతవార్త ;** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసుశాఖ, సెబ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిగుండా సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రధాన రహదారులగుండా ఎమ్మిగనూరు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డీయస్పిప మాట్లలడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికరమైన దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మత్తుకు దూరమవుతూ కుటుంబానికి దగ్గరవ్వాలని సూచించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, యువత బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. కుటుంబాన్ని బాగు చేసుకోవాలని సూచించారు. సెబ్ సీఐ హరిక్రిష్ణ, సీఐలు విక్రమసింహ, శ్రీనివాసనాయక్, నరసింహరాజు, పార్థసారథి, నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సురేష్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు జొనాథన్, వెంకటరామిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

**ఆదోనిలీగల్, జూన్26, ప్రభాతవార్త ;** యువత మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోరాదని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ మురళీమోహన్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వయతిరేక దినోత్సవం సందర్భంగా సెబ్ మరియు పోలీసు శాఖ, కళాశాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సెబ్ సీఐ హరిక్రిష్ణ, త్రీటౌన్ సీఐ నరసింహరాజు పాల్గొని విద్యార్థులకు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు మాదక ద్రవ్యాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోరాదని అవగాహన కల్పించారు. మత్తుకు దూరమై కుటుంబానికి దగ్గర కావాలని పిలుపునిచ్చారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల నుంచి ఎమ్మిగనూరు సర్కిల్ వరకు అధికారులు, విద్యార్థులు నిర్వహించారు. ఎమ్మిగనూరు సర్కిల్‌లో మానవహారం నిర్వహించి ఆదోని డీయస్పీ శివనారాయణస్వామి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణ సీఐలు విక్రమసింహ, శ్రీనివాసనాయక్, ట్రాఫిక్ సీఐ పార్థసారథి, వారి సిబ్బంది, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సురేష్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు జొనాథన్, వెంకటరామిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలవైపుకు వెళ్లొద్దు - సిఐ

**వెల్దుర్తి,జూన్26,ప్రభాతవార్త :** యువత మాదక ద్రవ్యాలవైపుకు వెళ్లొద్దు అని వెల్దుర్తి సిఐ యుగంధర్ విద్యార్థులకు సూచించారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన సిఐ,ఎస్సైతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు.డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను విద్యార్థులకు సిఐ వివరించారు.యువత మత్తుకు బానిస కాకుండా వారి బంగారు భవిష్యత్తును ఎలా కాపాడుకోవాలో సిఐ క్షుణ్ణంగా తెలియజేశారు.అనంతరం జూనియర్ కళాశాల నుంచి పాతబస్టాండ్‌లోని తెలుగుతల్లి సర్కిల్ వరకు వారు విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు.పాతబస్టాండ్‌లో మానవహారం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత మేలుకో,భవితను మలచుకో,డ్రగ్స్‌ను వదులుకో అన్నారు.డ్రగ్స్ అంటే మరణమే అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మదక ద్రవ్యాల నివారణ దినోత్సవం

**కర్నూలు విద్య, జూన్ 26, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో మైపర్ ఫార్మసీ కళాశాల యందు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈకార్య క్రమంలో కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్,కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో పసుపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**ఆళ్లగడ్డ, జూన్ 26, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్‌యార్డులో మార్క్‌ఫెడ్ అధ్వర్యంలో పసుపు కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని) సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటా రూ.6,850లతో పసుపు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులందరు ఈక్రాఫ్ చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈప్రభుత్వం రైతుల కొరకు పాటుపడుతుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ నరహరి, ఎంపీపీలు గజ్జల రాఘవేంద్రారెడ్డి, వీరభద్రుడు, మార్కెట్‌యార్డు మాజీ చైర మన్ గోపవరం నరసింహారెడ్డి, ఏడిఎ రాంభూపాల్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డిఎం నాగరాజు, సుధాకర్‌రెడ్డి, శింగం వెంకటేశ్వర్‌రెడ్డి, రంగేశ్వర్‌రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండ్లెం ఎత్తిపోతల పథకం కోసం ప్రతిపాదనలు సిద్దం చేయండి

ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ

**జూపాడుబంగ్లా, జూన్ 26 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్దం చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఉత్తర్వులు వచ్చినట్లు తహశీల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మలు సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండ్లెం,తంగడంచ గ్రామాల రైతుల విన్నపం మేరకు ఎంఎల్ఎ తొగూరు ఆర్థర్ ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని సిఎం సెక్రటరీ ద ృష్టికి తీసుకెళ్లారన్నారు.. శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుండి మండ్లెం, తంగడంచ గ్రామాలకు చెందిన 5263 ఎకరాల భూములకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని రైతుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సిఎం సెక్రటరీ ధనుంజయ రెడ్డికి ఎంఎల్ఎ అందజే యడం జరిగిందన్నారు. ఈ మేరకు స్పందించిన సిఎం సెక్రటరీ వాటర్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి ప్రతిపాదనలు పంపాలని ఉత్తర్వులు జా రీ చేయడం జరిగిందన్నారు..

# ఎరువులు పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



**బండిఆత్మకూరు, జూన్ 26, ప్రభాతవార్త:** మండల టాస్క్‌ఫోర్స్ బృందం ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల టాస్క్‌ఫోర్స్ బృందం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బండి ఆత్మకూరు గ్రామంలో ఎరువుల దుకాణాలపై విస్తృతంగా తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో భాగంగా దుర్గాభవానీ ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిష్టర్, బిల్లు బుక్కులు తనిఖీ చేశారు. డీలర్స్‌కు ఎప్పటికప్పుడు స్టాక్ బుక్స్ అప్‌డేట్ చేయాలని రైతులకు మీ దుకాణాల్లో కొన్న ఎరువులకు బిల్లులు ఇవ్వాలని అధిక ధరలకు అమ్మకూడదని అమ్మితే లైసెన్స్ రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని రైతులకు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని మండల వ్యవసాయ అధికారిని స్వాతి, ఎస్ఐ బాబు, డిటి హరితలు అన్నారు.

## ప్రశాంతంగా బక్రీద్ వేడుకలను జరుపుకోండి




**మంత్రాలయం, జూన్ 26, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పర్వదిన వేడుకలను జరుపుకోవాలని ఎస్ఐ వేణుగోపాల్‌రాజు అన్నారు. సోమవారం మంత్రాలయంలో ముస్లిం సోదరులతో సిఐ శ్రీనివాసులు అధ్యక్షతన పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులు ప్రశాంతంగానే పండుగలు జరుపుకుంటున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం కూడా అదేవిధంగా జరుపుకొని పోలీసులకు సహకరించాలని కోరారు. ఏదయినా అనుమానం వస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలనిసూచించారు. చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని పేర్కొన్నారు. మంత్రాలయంలో అందరూ కలిసి మెలిసి జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొలం విషయంలో ఘర్షణ

**-ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు - ఆసుపత్రికి తరలింపు**



సూగూరు(మంత్రాలయం), జూన్ 26. ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో పొలం విషయంలో ఇరువర్గాలు ఘర్షణకు పాల్పడ్డ సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. వివరాల మేరకు గ్రామానికి చెందిన మల్లయ్య, రాముడు, దేవర నాగుడు అనే ముగ్గురు వ్యక్తులు కురువ దేవేంద్రపై కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేశారు. పొలంలో కాలువ తీయడానికి లేదంటూ దేవేంద్ర అనడంతో కోపోద్రిక్తులైన ఈ ముగ్గురు దేవేంద్రపై విచక్షణా రహితంగా దాడి చేశా రు. ఈ దాడిలో దేవేంద్ర తలకు బలమైన గాయాలయ్యా యి. తలకు పన్నెండు కుట్లు పడినట్లు బాధితుడు తెలిపాడు. పాత కక్షలు మనసులో ఉంచుకొని దాడి చేసినట్లు తెలియజేశారు. బాధితుడు మంత్రాలయం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలియజేశారు.

## మార్కెట్‌యార్డు చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన బాలస్వామి



**ఆత్మకూరు, జూన్ 26, ప్రభాతవార్త:** ఆత్మకూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా బాలస్వామి నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. వడ్లరామాపురం గ్రామానికి చెందిన బాలస్వామి ప్రమాణస్వీకారం అనంతరం మాట్లాడుతు ఎమ్మెల్యే నాపై నమ్మకంతో ఈ భాధ్యతను అప్పగించారని అందరిని (డైరెక్టర్లను)కలుపుకొని మార్కెట్‌యార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. చైర్మన్‌తో పాటు 19 మంది సభ్యులుగా కమిటీలో ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యాక్షులుగా అబ్దుల్‌రషీద్‌తో పాటు 17 మంది ఎంపిక అయ్యారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన వారికి ఇందులో స్థానం కల్పించినట్లుగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు.

## పట్టణంలో దుండగులు చోరీ



**చాగలమర్రి, జూన్26, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణం లోని సెయింట్ ఆన్స్ పాఠశాల సమీపంలో వాసవి నగర్‌లో నివాసముంటున్న చెన్నయ్య ఇంటిలో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు ఎస్ఐ రమణయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు బాధితుడు చెన్నయ్య ఇంటికి తాళాలువేసి ఊరికి వెళ్లాడన్నారు. ఆదివారం తిరిగి వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉండడం చూసి పోలీసులకు సమాచారం ఇచ్చాడన్నారు. ఇంట్లో పరిశీలించగా బీరువా పగులగొట్టి అందులోని రూ.60వేలు విలువచేసే రెండు తులాల బంగారు కమ్మలు, నాలుగు ఉంగరాలు చోరీకి గురైనట్లు బాధితుడు ఫిర్యాదు చేశారన్నారు. సోమవారం క్లూస్ టీమ్ వచ్చి చోరీ ప్రాంతాల్లో నమునాలను సేకరించినట్లు ఎస్ఐ తెలిపారు.

## నాలుగు ట్రాక్టర్ల పట్టివేత



**సిబెళగల్, జూన్26, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిధిలోని తిమ్మనదొడ్డి సమీపంలో ఐదు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ పీరయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు తిమ్మనదొడ్డి గ్రామ సమీపంలోని తుంగభద్ర పరివాహక ప్రాంతంలోని ఇసుకను తీసుకుని వెళ్లేందుకు ఐదు ట్రాక్టర్లతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తులు వచ్చారని సమాచారం మేరకు దాడిచేసి ఇసుకను నింపుకునేందుకు సిద్దంగా ఉంచిన ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని తహసీల్దార్ శేషఫణికి అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ పీరయ్య మాట్లాడుతూ నది పరివాహక ప్రాంతాలోని ఇసుకను అక్రమంగా తరలిస్తే అటువంటి వారి సమాచారాన్ని నది తీరా ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఇవ్వాలని వారి సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# 40 సంవత్సరాల కల ధ్వంసం

**- తక్కువ వెడెల్పుతో డ్రైనేజి కాల్వ నిర్మాణం**

**- జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసిన బండిఆత్మకూరు గ్రామస్థులు**

**- అధికారులు వెంటనే డ్రైనేజీ కాల్వ తొలగింపు**





**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా బండిఆత్మకూరులోని వీవర్స్ కాలనీలో నిర్మిస్తున్న డ్రైనేజీ కాల్వ నిర్మాణ పనులు వివాదాలను రేకిత్తిస్తున్నాయి. కాల్వ నిర్మాణంలో నిబంధనలకు తిలోదకాలిచ్చి తక్కువ వెడెల్పుతో పనులు చేస్తున్నారని దీని వల్ల డ్రైనేజి నీరు వెళ్లె అవకాశం లేదనే కాలనీ ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్‌ను స్పందనలో వినతిపత్రం ఇచ్చారు. దీంతో వెంటనే ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజి కాల్వను ఒకవైపు ధ్వంసం చేశారు. వివరాల్లోకి వెళ్లితే బండిఆత్మకూరులోని వీవర్స్‌కాలనీ 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు అయింది. అయితే డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయక పోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీంతో ఎన్నో సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. ఈక్రమంలో 2019 సంవత్సరంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి స్పందించి సుమారు రూ.70 లక్షల వ్యయంతో డ్రైనేజీ కాల్వను ఏర్పాటు చేయాలని భావించి నిధులు మంజూరు చేయిచారు. అయితే ఈడ్రైనేజి కాల్వలోనించి నీరు వెళ్లెందుకు అవసరమైన భూమిని రైతులు ఇవ్వలేదు. దీంతో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి భూసేకరణ చట్టం అమలుచేసి అయినా భూమిని సేకరించి పనులు చేయాలని అధికారులకు అదేశించారు. అయితే ఎన్నికలు రావడంతో డ్రైనేజి కాల్వ నిర్మాణం అగిపోయింది. అయితే మళ్లి ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో ప్రస్తుత ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి కూడ డ్రైనేజి కాల్వ నిర్మాణం పూర్తి చేయాలని భావించారు. ఇందుకు తగిన విధంగా కోటి రూపాయల వరకు నిధులు తెప్పించి పనులు చేపట్టారు. అయితే అప్పుడు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి భావించిన విధంగా కాకుండా మరోవిధంగా మరోకవైపు కాల్వ నిర్మాణం చేపట్టారు. పోలీస్‌స్టేషన్ బండిఆత్మకూరు సెంటర్, జ్యోతి స్కూల్ వైపు నుంచి కాల్వను త్వవించి కుందూలో పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే ఈవిధవంగా డ్రైనేజి కాల్వ నిర్మాణం చేపడితే ఫలితం ఉండదని అప్పట్లో ఇంజనీరింగ్ అధికారులు కూడ చెప్పారు. ప్రస్తుతం అప్పటి ఇంజనీర్లే ఇప్పుడు కూడ కొందరు ఉన్నారు. అయినప్పటికి ఇక్కడి నుంచి డ్రైనేజి కాల్వ నిర్మాణం చేపట్టడానికి ముందుకు రావడం శోచనీయం.

**ప్రజల ఫిర్యాదుతో స్పందించిన అధికారులు:** డ్రైనేజి కాల్వ నిర్మాణ పనులపై బండిఆత్మకూరు ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసిన వెంటనే ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారులు స్పందన వచ్చింది. కాల్వ వెడెల్పును, ఎత్తు, లోతు పెంచాలన్న ఉద్దేశ్యంతో రెండు రోజుల క్రితం నిర్మించిన డ్రైనేజి కాల్వను జేసిబిని తెప్పించి ఒకవైపు పగలగొట్టారు. అయితే మరోవైపు కూడ అదేవిధంగా ఉంది. రెండు వైపుల పగలగొట్టి కొత్తకాల్వ నిర్మించాలని కాలనీ ప్రజలైన జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగేశ్వర్‌రావు. కాలనీ ప్రజలు కొత్తూరయ్య గంగన్న, రామసుబ్బయ్య, నాగేశ్వరయ్య తదితరులు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు నిబంధన ప్రకారం చేసి కాలనీ నుంచి డ్రైనేజి నీరు, వర్షపు నీరు వెళ్లె మార్గం సక్రమంగా చేయకపోతే అందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# లాయర్లకు వైయస్ఆర్ లా నేస్తం కొండంత అండ- చైర్మన్‌లు, కలెక్టర్లు



**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చన మాట ప్రకారము యువ లాయర్లకు లా నేస్తం ఇస్తు వారికి కొండంత అండగా నిలుస్తున్నారని ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎర్రబోతుల, పాపిరెడ్డి నంద్యాల జిల్లా కలెక్టరు మనజీర జిలానిసామూన్ లు అన్నారు. సోమవారము రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్ లా నేస్తంను తాడేపల్లె క్యాంపు కార్యాలయంలో బటన్‌నొక్కి విడుదల చేశారు. కొత్తగా న్యాయవాద వృత్తిలో ప్రవేశించి యువన్యాయవాదులు వారి వృత్తిలో స్థిరపడే వరకు జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహిస్తు వైయస్ఆర్ లా నేస్తం ద్వారా అర్థిక సహాయాన్ని అందిస్తుంది. నెలకు రూ 5000 ప్రకారము అందిస్తున్న వారిని అర్థికంగా అదుకుంటుంది. ఇందులో బాగంగా తాడేపల్లెలో అర్హులైన 2677మంది జూనియర్ న్యాయవాదులకు ఫిబ్రవరి 2023 నుంచి జూన్ వరకు రూ 25వేల ప్రకారము వారి ఖాతాల్లోకి జమ చేశారు. ఈకార్యక్రమాన్ని నంద్యాల కలెక్టరు కార్యాలయంలో ఉమ్మడి జిల్లా చైర్మన్ పాపిరెడ్డి, కలెక్టరు మనజిర జిలానిసామూన్ మైనార్టి సంక్షేమ ప్రభుత్వం సలహాదారు హబీబుల్లా డిప్యూటి సిఈఓ సుబ్బారెడ్డి, జిల్లా బార్‌అసోషియేషన్ అద్యక్షుడు విజయశేఖరరెడ్డి వైయస అర్‌సి లీగ్‌సెల్ అద్యక్షులు రామసుబ్బయ్య జూనియర్ న్యాయవాదులు వీక్షించారు. అనంతరము కలెక్టరు ,చైర్మన్‌లు మాట్లాడుతూ లా నేస్త కింద రాష్ట్రంలో 2,677మందికి అర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందని చెప్పారు. అందులో ఒక్క నంద్యాల జిల్లాలో 399 మందికి యువన్యాయవాదుకలు నెలకు రూ 5000 ప్రకారము ఫిబ్రవరి నుండి జూన్ వరకు రూ 79,80000 అర్థిక సహాయాన్ని అందిం చిందని చెప్పారు. వీత్తి పరముగా యువ న్యాయవాదులు ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారము లా నేస్తమును అందిస్తున్నాడని చైర్మన్ పాపిరెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని మరింత సమర్ధవంతముగా పర్యవేక్షించేలా ఏక కాలంలో యువ న్యాయవాదులు పెద్ద మొత్తం సొమ్ము అందుకుని వారి అవసరాలు తీర్చుకునేందుకు ఉపయోగపడే లా నేస్తం ప్రతిఅరు మాసాలకు ఒక సారి బటన్ నొక్కి అందిస్తు న్నారని వారు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న అర్థిక సహాయాన్ని జూనియర్ న్యాయవాదులు సద్వినియోగము చేసుకుని జీవితము స్థిర పడాలని చైర్మన్, కలెక్టరులు కోరారు.

**జగనన్న సురక్ష స్పందన కార్యక్రమంలో అధికారులు**

## బాధ్యతాయుతంగా పనిచేయాలి - జిల్లా కలెక్టరు



**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నకు చెబుదాం స్పం దన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను నాణ్యతతో ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరుతో పాటు జేసి టి నిశాంతి, డిఆర్వో పుల్లయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న సురక్ష సర్వీసెస్‌కు సంబంధించిన సర్వే మంగళవారం మధ్యాహ్నం లోగ పూర్తి చేయాలని ఎంపిడిఓలను అదేశించారు. జిల్లా అధికారులను నియోజకవర్గ స్పెషల్ అఫీసర్లుగా నియమించామని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తు సర్వీసు రిక్వెస్టులు అప్లోడ్ జరిగేలా చూడాలని పేర్కొన్నారు. పెండింగ్ ధరఖాస్తులు, బియాండ్ ఎస్‌ఎల్‌ఏ రీ ఒపెనింగ్ లేకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలు పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కొన్ని నంద్యాల పట్టణానికి చెందిన మహిళ ఇఫ్రాత్ తన భర్త గౌండా పనిచేస్తున్నారని పనులు లేక పస్తులున్నామని తాను డిగ్రీ వరకు చదివానని తనకు ఏదైనా ప్రభుత్వం ఉద్యోగం ఇప్పించాలని కోరారు. పట్టణంలోని సాయిబాబా నగర్‌కు చెందిన ఎం పుల్లయ్యరావు తనకు పాణ్యం మండలం కౌలూరులో సర్వేనం.433/2ఏలో 0.36 సెంట్లు, 434/2బిలో 49 సెంట్లు కలిపి 85 సెంట్ల భూమి పాణ్యం సబ్ రిజిష్టర్ కార్యాలయంలో రిజిష్టర్ చేయడం లేదని ధరఖాస్తు చేశారు. గడివేముల మండలం బిలకలగూడూరుకు చెందిన వెంకటనారాయణ ఆళ్లగడ్డ పొలిమేరల్లో 626లో 1.75 ఎకరాలు భూమి అన్‌లైన్ చేయించి అడంగల్, ఆర్వోఆర్ ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో 225 మంది అర్జీదారులు తమ సమస్యల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. సమావేశంలో జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మౌజాన్‌ల గౌరవ వేతనములపై అరా



**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలో ఫాతిమానగరులో మస్జిద్ ఏ ఫాతిమా ఎమ్మెల్సీ ఇసాకు భాష సందర్శించి అదున్న మౌజాన్‌ల గౌరవ వేతనాలపై అరా తీశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టి అదికారములోకి వచ్చిన పిదప వైయస్ఆర్ హమ్‌సబ్ జగన్‌కే సాథ్ కార్యక్రమము ప్రవేశపెట్టింది దీని ప్రకారము మశీదుల్లో పని చేసే మౌజాన్‌కు గౌరవ వేతనము అందిస్తుంది. ఇందులో బాగంగనే సోమవారము ఫాతిమా నగరులో ఉన్న మస్జిద్ ఏ ఫాతిమా మస్జిద్‌ను ఎమ్మెల్సీస ఇసాకు బాష సందర్శించి అక్కడున్నవారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకోవమే కుండా వైసిపి ప్రభుత్వం వారికి అందిస్తున్న గౌరవ వేతనాల గురించి వాకబు చేశారు వారు చెప్పిన సమాదనముతో ఇకనుండి కూఇడా మనమందరము వైసిపికి అండగా ఉండాలని కోరారు.

## అపరిచిత వ్యక్తులు అర్ధరాత్రులు వస్తున్నారు

**-నాభర్త నన్ను శారీరకంగా మానసికంగా హిస్తున్నారు. స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు**



**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** స్పందన కార్యక్రమం నంద్యాల బొమ్మల సత్రంలోని ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను అదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహారించిన కిందిస్థాయి పోలీస్‌సిబ్బందికి హెచ్చరికలు జారీచేశారు. నంద్యాల పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీ మార్కెట్ వెనుకాల వున్న ఇళ్ళను గత నెల 11వ తేది అర్ధరాత్రి 2 గంటలకు ఓ అపరిచిత వ్యక్తి మా కాలనీలోని ఇళ్లు అంతా పరిశీలించి వెళ్లారు. అరగంట సేపు కాలనీలోని ఇళ్లని పరిశీలించారని ఇంటిబయట సిక్రెట్ వివరాలు గమనించామని సరిగ్గా అదే వ్యక్తి ఈనెల 10వ తేది కాలనీలోకి వచ్చి ఇళ్ళన్ని పరిశీలించారని ఈవ్యక్తి ఏవరనేది అందోళన కలిగిస్తుందని చర్యలు తీసుకోవాలని కాలనీకి చెందిన శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేశారు. షెక్ నర్గీస్ అనే మహిళ నా భర్త పెళ్లి అయిన రెండు సంవత్సరాల అనంతరం బాధపెడుతూ మానసికంగా వేదిస్తున్నారని ఇంటి ఖర్చులకు కూడ డబ్బులు ఇవ్వడం లేదని నా పేరుమీద ఉన్న ఇంటి స్థలం దస్తావేజులు, పట్టాలు తీసుకుపోయారని నాకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. చిన్నమల్కాపురంకు చెందిన సాలన్న నా కుమారుడు నాకు తెలియకుండా నాపేరుతో ఉన్న జేసిబి వాహనాన్ని అనంతపురం జిల్లాకు చెందిన జయప్రకాష్‌రెడ్డికి అమ్ముకున్నారని అతను రూ.50 వేలు ఇచ్చి మిగిలిన డబ్బులు ఇవ్వకుండా మరియు వాహనాన్ని ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈస్పందనలో 110 ఫిర్యాదులను స్వీకరించారు. ఎక్కువగా సివిల్ తగాదాలు, అంత్తారింటి వేదింపులు, అన్నతమ్ముళ్ళ అస్తితగాదాలు ఉన్నాయి. స్పందనకు వచ్చిన ఫిర్యాదు దారులకు ఓంకార దేవస్థానం వారు భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటరాముడు, స్పెషల్ బ్రాంచి డిఎస్పీ జెవి సంతోష్, సిఐ దస్తగిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుంజలపాడు సర్పంచూ కాకర్ల రాదమ్మ ఎన్నిక



**కోవెలకుంట్ల, జూన్ 26, ప్రభాతవార్త :** గుంజలపాడుగ్రామ సర్పంచుగా కాకర్ల రాదమ్మ ఎన్నికైనారు. కోవెలకుంట్ల మండలంలోని గుంజలపాడు గ్రామానికి చెందిన కాకర్ల వెంకటశయానారెడ్డి బార్య కాకర్ల రాదమ్మను గతంలో ఉపసర్పంచుగా కొనసాగారు అ సమయంలో సర్పంచుగా ముక్కమల్ల రజనీ సర్పంచుగా ఉండేవారు అయితే ఇటీవల అమె సెలవు పట్టడముతో అమె స్థానములో ఉపసర్పంచుగా ఉన్న కాకర్ల రాదమ్మను వార్డు సభ్యులందరు కలసి సర్పంచుగా ఎన్నుకున్నారు. ఈమె సోమవారము సర్పంచుగా బాద్యతలు స్వీకరించారు. గతంలో ఈమె మామ ఈగ్రామానికి సర్పంచుగా పని చేశారు. ఈవమె భర్త వెంకటశయనారెడ్డి కూడా గ్రామ ఉపసర్పంచుగా కొనసాగారు. మొత్తం మీద సోమవారము నుండి కాకర్ల రాదమ్మ సర్పంచుగా కొనసాగున్నుగ్నరు.

## మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్...



**కర్నూలు క్రైమ్, జూన్, 26, ప్రభాతవార్త :** కర్నూలు పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ నాగభూషణం గారి ఆధ్వర్యం లో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనల పై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కర్నూలు నగరంలోని రాజ్ విహార్ సి క్యాంప్ ఓల్డ్ ఈద్గా చెన్నమ్మ సర్కిల్‌లో మోటర్ వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 24 మంది మైనర్ల పై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల కేసులు నమోదు చేసి రూ.48840 జరిమాన విధించడం జరిగింది. మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనదారులకు కర్నూలు నగరంలోని కొత్తపేట దగ్గర ఉన్న కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషను దగ్గర ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని త్రిబుల్ రైడింగ్ వెళ్లకూడదు సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు రాంగ్ రూట్ వెళ్లకూడదని హెల్మెట్ ధరించవలెనని రోడ్డు ప్రమాదములు వలన నష్టముల గురించి కర్నూలు ట్రాఫిక్ డీఎస్పీ వివరించారు. ప్రత్యేకగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని చెప్పడం జరిగిందన్నారు. అంతే కాకుండా మైనర్లచే ఇంకేప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించము అని ప్రతిజ్ఞ చేయించారు.

## మత్తు పదార్థాలు మంచిది కాదు..!

**నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం....**




**కర్నూలు క్రైమ్, జూన్, 26, ప్రభాతవార్త :-** జూన్ 26 తేది అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందార్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు పలు ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 74 కళాశాలల వద్ద హోర్డింగ్ పోస్టర్స్ ఏర్పాటు చేశారు. 20కళాశాలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆదోని ఎమ్మిగనూరు కర్నూలు కోడుమూరు పత్తికొండ ఆలూరు కోసిగిలలో 7 ర్యాలీలు నిర్వహించారు. భారత ప్రభుత్వం నషా ముక్తి భారత్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదక ద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ అభియాన్ లో భాగంగా ప్రభుత్వం హెచ్‌టిటిపిఎస్://పిఎల్‌ఈడిజిఈ.మైజిఓవి.ఇన్ నందు ఈ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ తీసుకోవాలని యువతకు ప్రజలకు పిలుపుని ఇచ్చింది. ఈ సందర్భంగా సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్స్‌డే పై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలు సరఫరా చేసే వారి పై వినియోగించే వారి పై నిఘా ఉంచి పలువురి పై పోలీసు సెబ్ అధికారులు కేసులు నమోదు చేశారు. యువత మరియు ప్రజలలో కూడా ఈ మత్తు పదార్థాల (టంజాయి, గుట్కా, ఖైనీ నల్ల మందు బ్రౌన్ షుగర్ హెరాయిన్) వల్ల జరుగు నష్టాల గురించి జిల్లాలోని ప్రముఖ కూడళ్ళలో కళాశాలలో హోర్డింగ్స్ మరియు ఫ్లెక్సీలు అవగాహన సదస్సులను ఏర్పాటు జరిగింది. యువత భవిష్యత్ ను మంచిగా మార్చుకోవాలని భవిత పై ఖచ్చితమైన అవగాహన ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సిఐలు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## పూర్వపు విద్యార్థుల సేవలు అభినంధనీయం : ఎమ్మెల్యే శిల్పా



**వెలుగోడు, జూన్ 26, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాభివృద్ధికి పాఠశాల మౌలిక వసతుల కోసం పూర్వపు విద్యార్థుల సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. సోమవారం పాఠశాలలో నాబార్డ్ నిధులతో మంజూరైన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు అధ్యాపకులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎం.పి.పి.లాలం రమేష్, గ్రామ సర్పంచ్ వేల్పుల జైపాల్, వైకాపా నాయకులు దేశం తిరుపంరెడ్డి, శశికళరెడ్డి, రామిరెడ్డి, మోత్కూరు సుధాకర్‌రెడ్డి, షంశీర్‌ఆలీ, ఇలియాస్, పూర్వపు విద్యార్థుల సంఘం నాయకులు జయరామిరెడ్డి, నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 30న తెదేపా విస్తృత స్థాయి సమావేశం



**ఆదోని, జూన్ 26, ప్రభాతవార్త :** ఈ నెల 30వ తేదీన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం జరుగనున్నట్లు టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి భవిష్యత్తే లక్ష్యంగా తెదేపా ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెదేపా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర వచ్చే కొద్దిరోజుల్లో మన ఆదోని నియోజకవర్గంలోకి ప్రవేశించడం జరుగుతుందన్నారు. కావున 30న ఉదయం 10గంటలకు స్థానిక కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం జరుగునని ఈ సమావేశంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై చర్చించడం జరుగుతుందన్నారు. కావున పట్టణ, గ్రామ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు ప్రతిఒక్కరు హాజరు కావాలన్నారు.

## ప్రపంచానికి పెనుముప్పు... మాదకద్రవ్యాల వినియోగం

**-విద్యార్థి, యువత మత్తుతో జీవితాలను నాశనం చేసుకోవద్దు**

**-సీనియర్ సివిల్ జడ్జి రాధ రాణి**




**నంద్యాల విద్య, జూన్ 26, ప్రభాతవార్త:** విద్యార్థులు నేటి సమాజంలో మంచిని అలోచించాలని, మత్తు పదార్థాలకు, లిక్కర్, ధూమపానం, మద్యపానం వంటి వాటినికి బానిసలైతే వారి జీవితాలు సర్వనాశనం అవుతాయని సీనియర్ సివిల్ జడ్జి రాధరాణి పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో విద్యాసంస్థల చైర్మన్ డా.జి. రామకృష్ణారెడ్డి అధ్వర్యంలో ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత ఆదర్శమైన సావర్కర్ వంటి గొప్ప వ్యక్తుల చరిత్రను చదువుకోవాలని స్వామి వివేకానంద వంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. చదువుకున్న దశలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని తల్లిదండ్రులకు తలవంపులు కలిగించే పనులు చేయకూడదని దృడసంకల్పంతో చేదు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రపంచాన్ని మత్తు పదార్థాలు గడగడలాడిస్తున్నాయని వాటి జోలికి వెళ్లకుండా కుటుంబానికి మంచిపేరు తీసుకువచ్చేవిధంగా మసులుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి రాధరాణి, గౌతమ్‌రెడ్డి, డా.రామకృష్ణారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బయ్య, కెప్టెన్ మల్లిక సరస్వతీ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్ రమణమ్మ, అధ్యాకులు హిమబిందు, బాలసుబ్రమణ్యం, మధు, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో మెడికల్ షాపులు సీజ్.....




**కర్నూలు క్రైమ్, జూన్, 26, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో ఉన్న రెండు మెడికల్ షాప్‌లును సీజ్ చేసే ఉత్తర్వులు జారీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న రెండు జనిక మెడికల్ షాప్ మందులకు అధిక డబ్బులు వసూలు చేస్తూ మెడిసిన్లు అమ్ముతున్నారు. మరియు మందలకు సంబంధించిన బిల్లులు కూడా ఇవ్వకుండా వారు అధిక డబ్బులు వసూలు చేస్తున్నాట్లు సూపరిడెంట్ డాక్టర్. నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి టాక్స్ మరియు ఆసుపత్రి (హెచ్‌డిఎస్) రావలసిన వాటా మరియు రెంట్లు పే చేయడం లేదు షాపులకు ఇచ్చిన కాల పరిమితి ముగిసినదని నోటీసులు జారీచేసిన కూడా పట్టించుకోకుండా వాళ్లు అనధికారికంగా షాపులను కొనసాగిస్తున్నారు. ఆసుపత్రి మెడికల్ షాపులకు ఇచ్చిన పర్మిషన్స్ ప్రకారం నరిక్ మెడిసిన్స్ మాత్రమే అమ్మాలి అలాంటిది వారు సర్జరీ మరియు ల్యాబ్‌కు సంబంధించిన మందులను కూడా అమ్ముతున్నారు. జనరిక్ మెడికల్ షాప్ సిబ్బందికి నోటీసులు ఇచ్చిన స్పందించలేదు వారికి ఎన్ని సార్లు హెచ్చరించిన వాళ్ళ తీరు మారకపోవడం పై ఈరోజు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రెండు మెడికల్ షాపులను సీజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశాము.

**పలుకరించిన వర్షపుచినుకు..**

## పంటసాగుకు రైతన్నల శ్రీకారం

**కొత్తపల్లి, జూన్26, ప్రభాతవార్త ;** మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం వర్షం కురవడంతో రైతున్నలు విత్త నసాగు లో నిమగ్నమయ్యారు. సోమవారం మండలం లో ని నందికుంట, దుద్యాల గ్రామాల్లో రైతులు ప్రత్తి ,మొక్క జొన్న విత్తనాలు నాటారు. గత నేలలో కురిసిన వర్షాలకు రైతులు పొలాలకు పశువుల ఎరువులు చల్లుకుని, దుక్కిదున్ని సాగుకు సిద్ధంచేశారు. వర్షం కురవడంతో విత్తనాలు నాటడం ప్రారంభించారు. ఈ సంవత్సరం మంచి వర్షాలు కురిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతన్నలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

